بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 5

సంచిక 4-5

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**23-30 జనవరి 2020, 27-04 జమాదిఉల్ అవ్వల్, సాని 1441, హి.ఖ, 23-30 సులహ్ 1399, హి.శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اَفَمَنِ اتَّبَعَ رِضۡوَانَ اللّٰہِ
کَمَنۡۢ بَآءَ بِسَخَطٍ مِّنَ اللّٰہِ
وَمَاۡوٰىهُ جَهَنَّمُ ؕ
وَبِئۡسَ الۡمَصِیۡرُ ○
(آل عمران:163)

అల్లాహ్ ఆశయమును అనుసరించి ప్రవర్తించువాడు, అల్లాహ్ కోపమునకు గురియై నరకమునకు చేరు వానితో పోలునా? తిరిగి పోవు చాలా దుష్టమైన స్థలమది. (ఆలే ఇమ్రాన్: 163)

**మానవుడు ముందుగా తన ధర్మబద్ధమైన ఆచరణలను పరిశీలించుకోవాలి.**
**ఎందుకనగా దేవుని సాంప్రదాయం ప్రకారం సంస్కరణ క్రియాశీలతపై ఆధారపడి ఉంటుంది.**
**ఏదో ఒక క్రియాశీలత వలన సంస్కరణకు కావలసిన మార్గములు తెరుచుకుంటాయి.**
**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ఎలాంటి ప్రయత్నాలు చేయని వ్యక్తి దుఆలు కూడ సరిగా చేయలేడు. పైగా దేవుని పరీక్షించాలని చూస్తుంటాడు. అందుకే దుఆ చేయుటకు ముందు అన్ని రకాలుగా ప్రయత్నించాలి. దుఆ అర్థము ఇదే. అందుకే మానవుడు ముందుగా తన ధర్మబద్ధమైన ఆచరణలను పరిశీలించుకోవాలి. ఎందుకనగా దేవుని సాంప్రదాయం ప్రకారం సంస్కరణ క్రియాశీలతపై ఆధారపడి ఉంటుంది. ఏదో ఒక క్రియాశీలత వలన సంస్కరణకు కావలసిన మార్గములు తెరుచుకుంటాయి. కావున దుఆ చేసిన తరువాత మరల ప్రయత్నాలు చేయవలసిన అవసర ఏముందని? వాదించే వారు ఈ సందర్భమును ఒక్కసారి ఆలోచించాలి. దుఆయే ఒక గోప్యమైన క్రియాశీలతని, దాని ద్వారనే ఇతర క్రియాశీల మార్గాలు తెరుచుకుంటాయని భావించని వారందరు మూర్ఖపు ఆలోచనలు చేయువారే. అందుకే ఇయ్యాక నఅబుదు అను దుఆ పదం ఇయ్యాక నస్తయీన్‌కు ముందుకు వచ్చి ఈ విషయాన్నే వివరముగా తెలియ జేయడం జరిగింది.మొత్తానికి మనం సాధరణముగా దేవుని సాంప్రదాయంను చూస్తూనే ఉంటాము. అతడే మార్గాలను తెరుచును. చూడండి దాహంను తీర్చుటకు మంచినీటిని, ఆకలిని తీర్చుటకు అహారాన్ని స్వయముగా అతడే ఏర్పాటు చేసినాడు. కాని ఇవి కూడ క్రియాశీలతను ఆధారము చేసుకొనియే ఏర్పాటు చేసెను. కావున ఈ క్రీయశీల పరంపర నిర్విర్యామంగా కొనసాగుతూనే ఉంది. పైగా ఈ మానవక్రీయశీలత తప్పనిసరి. ఎందుకనగా అల్లాహ్ తాలాకు రెండు పేర్లు గలవు. మౌల్వీ ముహమ్మద్ అహ్సన్ గారు తెల్పినట్లు కానల్లాహు అజీజన్ హకీమఅ. (నిసా: 159). అందరి మన్ననలు పొందినవాడు, అందరి పనులు చేసిపెట్టును. వివేకవంతమైనవాడు. అనగా మయస్ఫూర్తిని ఆధారము చేసుకొని సరైన విధానములో , చక్కగా చేసిపెట్టును. చూడండి పశుపక్షాదులన్ని రకరకాల ప్రత్యేకతలను కల్గి ఉంటాయి.......... అకారణముగా మలము వచ్చునట్లు లేదా మంచినీరు లేకుండానే దాహం తీర్చునట్లు ఏర్పాట్లు చేయుశక్తి అల్లాహ్‌కు ఉన్నప్పటికి అతడు తన అద్భుత శక్తులను మీకు పరిచయం చేయాలని భావించాడు. ఎందుకనగా ఏ స్థాయి మేరకు అద్భుత మహిమలను గూర్చి అవగాహన, పరిజ్ఞానము మానవునికి ఉండునో ఆ స్థాయి మేరకు మానవుడు దేవుని విశిష్టతలను గూర్చి అవగహాన పెంచుకొని అతని సామిప్యంను పొందుటకు అర్హుడగును. వైద్యపరంగా, శాస్త్రవేత్తల పరంగా అన్వేషకులకు చాలా ప్రత్యేకతలు తెలిసివచ్చును.

**ఒక వస్తువు ప్రత్యేకతను తెలుసుకొనుటయే విజ్ఞానమనడును:**

విజ్ఞానమనగా ఏమిటి?. వస్తువుల ప్రత్యేకతలను తెలుసుకోవడమే విజ్ఞానమనబడును. నక్షత్రాలు, గ్రహాలు విశాల విజ్ఞాన శాస్త్రములు ఒకవేళ ప్రభావంను కల్గి ఉండకపోతే దేవుని విశిష్టతలపై విశాస్వం తీసుకరావడం మానవునికి కష్టతరం.

ఇదొక వాస్తవము. వస్తువుల ప్రత్యేకతను తెలుసుకోవడమే మన విజ్ఞానానికి మూలం. మనం విజ్ఞానమును నేర్చుకోవడమే దీని ఉద్దేశం. ఈ పరిజ్ఞానమునే విజ్ఞత అని కూడ అంటారు. అందుకే వమన్ యుతల్ హిక్‌మత ఫఖద్ ఊతియ ఖైరన్ కసీర (బఖ్రాహ్: 270).

**ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ ఉద్దేశం:**

ఇహ్‌దిన స్సిరాతల్ ముస్తఖీమ లక్ష్యమేమనగా, దుఆ చేయునప్పుడు మున్అమ్ అలైహింల సిద్ధాంతాలను, స్వభావాలను, సుగుణాలను అలవర్చుకోవడం. సాధ్యమైనంత వరకు మానవుడు సిద్ధాంత పరంగా, సుగుణాల పరంగా ఆచరణాత్మకముగా వ్యవహరించాలి.సాధ్యమైనంత వరకు మానవుడు తన శక్తులను ప్రయోగించనంత వరకు అభివృద్ధి చెందలేడనే విషయాన్ని మనం చూస్తూనే ఉంటాము. లేదా వారిని వారి పని నుండి వేరు చేసి, అలవాటు లేని మరొక పనిని వారికి అప్పగించినచో వారు ఆ మార్గములో అభివృద్ధి సాధించేరు.

ఒకవేళ ఎవరైన నాలవై రోజుల పాటు చీకటిలోనే ఉన్నచో వారి కంటి చూపు కూడ మందగించును. అందుకే ముందుగా తమ శక్తులను స్వాభావిక పరంగా ఉపయోగించుకున్నచో శక్తులు అధికమవును. సాధ్యమైంత వరకు క్రీయాశీల శక్తులను ఉపయోగించుకున్నచో దేవుని శుభములు అందునని నా అనుభవం తెలుపుతుంది. అనగా ముందుగా సిద్ధాంతపరమైన, సుగుణాలకు అనుగుణమైన కర్మలను సంస్కరించుకోవలెను. ఆ తరువాత ఇహ్‌దనస్సిరాతల్ ముస్తఖీమ అనే దుఆను చేయాలి. అప్పుడే పూర్తి స్థాయిలో ప్రభావం బహిర్గతమగును.

**గతించిన సమాజంఅని అనడానికి గల కారణం:**

ప్రత్యేకించి తెల్పునదేమనగా ఈ గతించిన సమాజం తన కోసమే కష్టాలు ప్రారంభమగు కాలంలో ఏర్పడింది. మానవుడు పాపాలు, తప్పిదాల వైపు ఒక రాయి క్రిందికి జారినట్లుగా త్వరత్వరగా మ్రొగ్గు చూపుతున్నాడు. అందుకే పాపాములు పెరిగిపోయాయి అని అంటు ఉంటారు. కావున దీనిని గతించిన సమాజం అని అంటూ ఉంటారు. ఈ విషయమునే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. జహరల్ ఫిసాదు ఫి బర్రి వ బహ్రి. ( రోమ్:42) మరొక చోట ఇలా గలదు. యూహిల్ అర్జ బఅద మౌతిహా (రోమ్ :20) కావున ఈ సూక్తులన్నింటిని పరిశీలించి చూసినచో ఈ రెండు సూక్తులలో అల్లాహ్ తాలా రెండు ముఖ చిత్రాలను గీచినట్లు మనకు తెలుస్తుంది. మొదట మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించినట్టి కాలంను గూర్చి నేను ప్రస్తావించెదను. ఆ సమయంలో కూడ ప్రపంచ పరిస్థితులు దయనీయంగా మారాయి. కర్మలు, సిద్ధాంతాలు, సుగుణాలు అన్నియు ఆనవాళ్ళు లేకుండా కనుమరుగయ్యాయి. అందుకే ఆ సమాజాన్ని గతించిన సమాజం అని పిలువడం ప్రారంభించారు. ఎందుకనగా ఆ సమయంలో చాలా దయనీయ పరిస్థితులు ఉండేవి. అందుకే అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి మా అర్సల్నాక ఇల్లా రహ్మతన్ లిల్ ఆలమీన్ (అన్బియా: 108) అని తెలిపెను.(మల్ఫూజాత్ సంపుటి 1, పుట106-108, ప్రచురణ 2018, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

గత ఖుత్బాలో నేను హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్యహ్(రజి) గురించి ప్రస్తావించి యుంటిని. వారి ప్రస్తావనలో తబూక్ యుద్ధ ప్రస్తావన కూడ వచ్చింది. తబూక్ యుద్ధములో పాల్గొనలేక పోయిన ముగ్గురు అనుచరులలో హజ్రత్ హిలాల్ (రజి) ఒకరు. యుద్ధము నుండి తిరిగి వచ్చిన తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ముగ్గురిపై తమ అసంతృప్తిని వ్యక్తపరచి, కొంత శిక్షించిరి కూడ. అందుకు వీరు ముగ్గురు ఎంతో కలత చెందిరి. అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుచు, పశ్చత్తాపపడుచు, క్షమాపణలు కోరిరి. ఈ ముగ్గురు అనుచరుల రోధనను చివరికి అల్లాహ్ తఆలా ఆమోదించెను. వీరిలో హజ్రత్ హిలాల్ వుండిరి. వీరి క్షమాపణ గురించి అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో సూక్తిని అవతరింపజేసెను.

మదీనాలో సువైలం అను ఒక యూదుడు ఉండేవాడు. అతడు మదీనాలోని జాసూమ్ అనే ప్రాంతంలో ఉండేవాడు. ఆ ప్రాంతాన్ని బయిరే జాసీం అని కూడ అనేవారు. మదీనాలో సీరియా వైపు అబుల్ బిన్ తైహాన్  పేరు గల ఒక బావి వారికి ఉండేది. దాని నీళ్ళు తియ్యగా వుండేవి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ దాని నీటిని త్రాగి, ఇష్ట పడిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు అత్బ బిన్ ఘజ్వాన్(రజి) .వీరికి అబూ అబ్దుల్లాహ్ మరియు ఘజ్వాన్ అనే పేర్లు కూడ గలదు. హజ్రత్ ఉత్బా (రజి) బనూ నౌఫిల్ బిన్ అబ్దే మున్నాఫ్ తెగకు మిత్ర పక్షకులు. హజ్రత్ ఉత్బా (రజి) తండ్రి పేరు ఘజ్వాన్ బిన్ జాబిర్. నేను ముందుగా తెల్పినట్లు హజ్రత్ ఉత్బా (రజి)కు అబూ అబ్దుల్లాహ్‌యే గాకుండా ఘజ్వాన్ అనే పేరు కూడ గలదు. హజ్రత్ అత్బా (రజి) అర్ద బిన్త్ హారిస్‌ను వివాహం చేసుకొనిరి.

అవిశ్వాసుల దాడి నుండి ముస్లిములను రక్షించుటకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం  నాలుగు ప్రణాళికలు రచించిరని చరిత్ర ద్వారా తెలుస్తున్నది. అవి వారి గొప్ప రాజకీయ ప్రతిభ, యుద్ధము దూరదృష్టికి నిదర్శనము. ఆ ప్రణాళికలు ఇట్లు గలవు.

ఒకటి: వారు స్వయముగా ప్రయాణించి చుట్టు ప్రక్కల తెగలతో పరస్పరం చర్చించి శాంతి ఒప్పందములు కుదుర్చుకొనడం మొదలు పెట్టిరి. తద్వారా మదీనా చుట్టు గల ప్రాంతముల వలన ప్రమాదము జరిగే అవకాశము లేకుండెను. ఈ విషయంలో  హుజూర్ (స) ప్రత్యేకించి సిరియా మార్గము గుండా మక్కా వెళ్ళు మార్గములో ఉన్నటువంటి వివిధ తెగలవారితో శాంతి ఒప్పందములు చేసుకొనిరి.

అల్‌ఫజల్‌కు 106 సం॥లు పూర్తి అయిన సందర్భమున లండన్ నుండి అల్‌ఫజల్ ఆన్‌లైన్ ఎడీషన్ మొదలైనది. ఈ పత్రికను నేటికి 106 సం॥ల క్రితం హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు అనుమతి, ప్రార్థనలతో 18 జూన్ 1913 తేదీన ప్రపారంభించిరి. పాకిస్తాన్ ఏర్పడిన తర్వాత కొంత కాలము వరకు లాహొూర్ నుండి ముద్రించబడినది. అనంతరం హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు నాయకత్వములో ఇది రబ్వా నుండి వెలువడడం మొదలైనది. ఈ ప్రాచీన దిన పత్రిక అల్‌ఫజల్ ఆన్‌లైన్ ఎడిషన్ 13 డిసంబర్ 2019 నుండి పునఃప్రారంభగుచున్నది. ఇది ఇంటర్నెట్ ద్వారా ప్రపంచములోని ప్రతి చోట ఎంతో సులభంగా లభ్యమగును.

ఇప్పుడు నేను ఇద్దరు మృతుల జనాజ నమాజ్‌ను చదివింతును. ఇన్ షాఅల్లాహ్. వీరిలో మొదటి జనాజ గౌ॥ కీ॥ శే॥ మిర్జా హఫీజ్ అహ్మద్ గారి సతీమణి గౌ॥ సయ్యదహ్ తన్వీరుల్ ఇస్లాం గారిది. వీరు 7 డిసంబర్ తేదీన 91 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. اناللہواناالیہراجعون అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు వసియ్యత్ చేసి వుండిరి.

రెండవ జనాజ కీ॥ శే॥ సిస్టర్ హాజ షకూరహ్ నూరియా అమెరికా గారిది. వీరు డిసంబర్ 1వ తేదీన తుది శ్వాస విడిచిరి. اناللہواناالیہراجعون . వీరు 1927 సం॥లో జన్మించిరి. బాల్యము వాషింగ్టన్ డి.సి.లో గడిపిరి. 1960వ సంవత్సరము మధ్య కాలంలో వీరు హైస్కూల్‌లో చరిత్రను బోధించు ఉపాధ్యాయురాలిగా సేవలందించిరి. ఆ తరువాత ప్రపంచ చరిత్ర అనే అంశంలో ఎం.ఏ పూర్తి చేశారు.

అల్లాహ్ తఆలా వారిని క్షమించి, కరుణించి, వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! ఈ విధమైన సేవా దృక్పథము కలిగిన, వినయము, విధేయతలో లీనమైన వారిని అల్లాహ్ తఆలా జమాఅత్‌నకు నొసంగుచుండుగాక!.

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 13 డిసంబర్ 2019 ( 13 ఫతహ్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతుహు లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

గత ఖుత్బాలో నేను హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్యహ్(రజి) గురించి ప్రస్తావించి యుంటిని. వారి ప్రస్తావనలో తబూక్ యుద్ధ ప్రస్తావన కూడ వచ్చింది. తబూక్ యుద్ధములో పాల్గొనలేక పోయిన ముగ్గురు అనుచరులలో హజ్రత్ హిలాల్ (రజి) ఒకరు. యుద్ధము నుండి తిరిగి వచ్చిన తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ముగ్గురిపై తమ అసంతృప్తిని వ్యక్తపరచి, కొంత శిక్షించిరి కూడ. అందుకు వీరు ముగ్గురు ఎంతో కలత చెందిరి. అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుచు, పశ్చత్తాపపడుచు, క్షమాపణలు కోరిరి. ఈ ముగ్గురు అనుచరుల రోధనను చివరికి అల్లాహ్ తఆలా ఆమోదించెను. వీరిలో హజ్రత్ హిలాల్ వుండిరి. వీరి క్షమాపణ గురించి అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో సూక్తిని అవతరింపజేసెను. మొత్తానికి ఈ యుద్ధం కొరకు అనుచరులు ఏ స్థాయిలో త్యాగాలు చేసారో, ఏ స్థాయిలో యుద్ధానికి సన్నాహాలు చేసారో ఆ విషయాలను గూర్చి కూడ ప్రస్తావించడం జరిగింది.  దాంభికత్వం ఉన్నటు వంటి కొందరు వ్యక్తులు ఈ యుద్ధంలో పాల్గోనలేదు. పైగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో అసత్య కథనాలను వినిపించడం జరిగింది. మరి కొందరు ఆ యుద్ధంలో పాల్గొనము అని ముందు నుండే తేల్చి చెప్పారు. అలాంటి దాంభికుల వ్యవహారమును హుజూర్ (స) అల్లాహ్‌కే అప్పగించిరి. కావున  ఇదే విషయము గురించి మరి కొన్ని విషయములున్నవి. వాటిని నేనిప్పుడు ప్రస్తావింతును.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట వెళ్ళుటకు సిద్ధముగా లేని వారిలో జద్ బిన్ ఖైస్ అనే ఒక వ్యక్తి కూడ వుండెను. రోమియోలతో యుద్ధము చేయుటకు నువ్వు మా వెంట వెళ్ళవా? అని అతనిని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించగా, అతడు స్త్రీల వలన నేను మోసపోయే అవకాశమున్నది. మహిళలున్నారు, కుటుంబ బాధ్యతలున్నవి. ఇంకొన్ని సమస్యలున్నవి. కావున నన్ను ఆపదలో పడవేయకూడదు అని కారణమును తెలుపుకొనెను. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి యుద్ధం నుండి మినహాయింపు కల్పించిరి. అప్పుడు అల్లాహ్ తఆలా ఈ وَمِنْهُمْ مَنْ يَّقُوْلُ ائْذَنْ لِّيْ وَلَا تَفْتِنِّيْ اَلَا فِي الْفِتْنَةِ سَقَطُوْا وَاِنَّ جَهَنَّمَ لَمُحِيْطَةٌۢ بِالْكٰفِرِيْنَ సూక్తిని అవతరింపజేసెను. (అత్తౌబహ్:49) అనగా వారిలో

కొందరు దాంబికులు ఇట్లందురు. మాకు వెనుక వుండిపోవుటకు అనుమతించుము. మాకు యుద్ధ రంగములో పాల్గొను పరీక్షలో వేయకుము. వీరు పూర్వము నుండే పీడనములో వున్నవారని బాగుగా వినుము. నరకము అవిశ్వాసులను నిశ్చయముగా నాశనమొనర్చును.

మదీనాలో సువైలం అను ఒక యూదుడు ఉండేవాడు. అతడు మదీనాలోని జాసూమ్ అనే ప్రాంతంలో ఉండేవాడు. ఆ ప్రాంతాన్ని బయిరే జాసీం అని కూడ అనేవారు. మదీనాలో సీరియా వైపు అబుల్ బిన్ తైహాన్ పేరు గల ఒక బావి వారికి ఉండేది. దాని నీళ్ళు తియ్యగా వుండేవి. ఆఁహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ దాని నీటిని త్రాగి, ఇష్ట పడిరి.

ఆ యూదుని ఇల్లు దాంబికులకు అడ్డాగా మారెను. దాంబికులు అక్కడ సమావేశమగుచున్నారని ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమాచారమందినది. వారు తబూక్ యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనకుండా ప్రజలను నిలువరిస్తున్నారు. నువ్వు వారి వద్దకు వెళ్ళి వారు మాట్లాడిన ఈ విషయములను గురించి వారిని ప్రశ్నించుమని అమ్మార్ బిన్ యాసిర్‌ను ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. వారు నిరాకరించినచో మీరు ఇటువంటి విషయములు మాట్లాడారని నాకు తెలిసిందని తెలుపండి. హజ్రత్ అమ్మార్ అక్కడికి చేరుకొని వారికీ విషయములు తెలుపగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి వారు క్షమాపణలు కోరిరి.(సీరతున్నబ వియ్యత్ లి ఇబ్నే హష్షామ్, పుట597, ఘజ్వాయే తబూక్, దార్ ఇబ్నే హజమ్ బెహ్‌రూత్ 2009) ( సీరత్ హల్బియ, సంపుటి 3, పుట 186, జికర్ ముఘాజి సల్లల్లాహు అలైహి వసల్లం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 1, పుట 390, .... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)( ఫర్హాంగ్ సీరత్ పుట 84, జవార్ అకాడమి, పబ్లికేషన్స్ కరాచి, 2003)

వారి స్థితులను అల్లాహ్ తాలా ఈ పదాలలో ఈ విధముగా తెలిపెను.

يَحْذَرُ الْمُنٰفِقُوْنَ اَنْ تُنَزَّلَ عَلَيْهِمْ سُوْرَةٌ تُنَبِّئُهُمْ بِمَا فِىْ قُلُوْبِهِمْ ؕ قُلِ اسْتَهْزِءُوْا ۚ اِنَّ اللّٰهَ مُخْرِجٌ مَّا تَحْذَرُوْنَ ○ وَلَئِنْ سَاَلْتَهُمْ لَيَقُوْلُنَّ اِنَّمَا كُنَّا نَخُوْضُ وَنَلْعَبُ ؕ قُلْ اَبِاللّٰهِ وَاٰيٰتِهٖ وَرَسُوْلِهٖ كُنْتُمْ تَسْتَهْزِءُوْنَ ○ لَا تَعْتَذِرُوْا قَدْ كَفَرْتُمْ بَعْدَ اِيْمَانِكُمْ ؕ اِنْ نَّعْفُ عَنْ طَآئِفَةٍ مِّنْكُمْ نُعَذِّبْ طَآئِفَةًۢ بِاَنَّهُمْ كَانُوْا مُجْرِمِيْنَ ○ (التوبہ:64 تا 66)

అనగా, దాంబికులు తమ మనస్సులో ఉన్న విషయమును గూర్చి వారికి తెలియజేయుటకు ఎలాంటి అధ్యాయము అవతరించకూడదని హేళనభావంతో భయపడేవారు. నీవు వారితో ఇట్లనిరి. నిశ్చయముగా మీరు హేళన చేసుకొనుము. కాని మీలో ఉన్న భయాన్ని అల్లాహ్ తప్పక బహిర్గతం చేయును. ఒకవేళ నీవు వారిని ప్రశ్నించినచో మేము కేవలం సంభాషణలలోననే లీనమై ఉన్నామని, ఆటలు ఆడుచున్నామని నీకు సమాధానమిచ్చెదరు. కాని మీరు అల్లాహ్ మరియు అతని సంకేతములు అతని ప్రవక్తతో హాస్యమాడుచున్నారా? అని నీవు వారిని ప్రశ్నించుము. ఎలాంటి కారణాలు చూపకుము, నిశ్చయముగా మీరు విశ్వసించిన తరువాత తిరస్కరించారు. ఒకవేళ నేను మీలో ఒక వర్గాన్ని క్షమించినచో మరో వార్గాన్ని శిక్షించగలము. ఎందుకనగా నిశ్చయముగా వారు దోషులే.

అప్పటి పరిస్థితులు ఇట్లుండెను. కొందరు బయలు దేరుటకు ముందే వెళ్ళకూడదని ప్రణాళికలు రచించుచుండిరి. యూదులు ప్రోత్సహించుచుండిరి, దాంబికులు వారిలో చేరిరి. కొందరు అలాగే సాకులు వెతికిరి. మరికొందరు తర్వాత సాకులు తెలిపిరి. అనగా తిరిగి వచ్చిన తర్వాత ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి సాకులు చెప్పిరి. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి విషయమును అల్లాహ్ తఆలాకు అప్పగించిరి.

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తూ మదీనాకు సమీపంనకు చేరుకోగా, హుజూర్ (స) అనుచరులతో ఇట్లనిరి. మదీనాలోని కొందరు వ్యక్తులు అన్ని యుద్ధాలలో, అన్ని పర్యవేక్షణలలో మీతో ఉన్నారు. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్! వారు మదీనాలో ఉన్నప్పుడు వారు మాతో ఎలా పాల్గొన్నవారగుదురు? అని ప్రశ్నించిరి. అందుకు హుజూర్ (స) వారు మదీనాలో ఉన్నప్పటికి వారిలో కొందరిని వారి జబ్బులు, మరి కొందరిని వారి బలహీన స్థితులు అక్కడే ఉండునట్టు చేశాయి అని తెల్పిరి. (ముస్నద్ ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 4, పుట 263, ఉల్లేకుడు అనస్ బిన్ మాలిక్ (రజి) హదీస్ 12032, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1998). (ముస్నద్ ఇమాం అహ్మద్ బిన్ హంబల్‌సంబీపఋఒటటి 5, పుట 132, ... హదీస్ 14731), వీరిలో కొందరు అనారోగ్యముతో బాధపడుచుండిరి, మరి కొందరికి తప్పని పరిస్థితులు ఎదురయ్యాయి. ఈ కారణాల వలన వారు యుద్ధంలో పాల్గొనాలి అనే ఆకాంక్ష ఉన్నప్పటికి వారు పాల్గొనలేక పోయారు. అందుకే అల్లాహ్ తాలా వారిని మీతో పాల్గొనవారితో సమానముగా ప్రకటించాడు అని తెల్పిరి.

తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తున్న ఒక సందర్భములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను త్వరగా వెళ్ళుచున్నాను, కావున మీలో ఎవరైన నాతో పాటు త్వరగా రావాలని కోరుకున్నచో రండి, లేదా విశ్రాంతి తీసుకున్న తరువాత నెమ్మదిగా రావాలని భావించినచో తరువాత రండి అని తెల్పిరి. మరల ఉల్లేకుడు ఇలా తెలిపెను. మేము త్వరత్వరగా ప్రయాణం చేయసాగితిమి, చివరికి మాకు కొంత దూరం నుండి మదీనా కనిపించసాగెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇది తాబా అని తెల్పిరి. అనగా పవిత్రమైనది, సువాసన గలది. మరియు ఇది ఓహద్ అని తెల్పిరి. అనగా ఆ కొండ మనలను అభిమానించును, మనం ఆ కొండను అభిమానించెదము. మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అన్సారులలో అందరి కన్న శ్రేష్టమైన గృహము బనూ నజ్జార్ కుటుంబీకులకు చెందిన గృహము. ఆ తరువాత బనూ అబ్దుశంష్ వారి గృహము, ఆ తరువాత బనూ అబ్దుల్ హారిస్ బిన్ ఖజ్‌రజ్ వారి గృహములు, ఆ తరువాత బనూ సాయిదా వారి గృహాలు, అలా హుజూర్ (స) అన్సార్‌లకు చెందిన ప్రతి తెగవారి గృహాలను మెచ్చుకొనిరి. హజ్రత్ సఅద్ బిన్ ఉబాద (రజి) మాలో వచ్చి చేరిరి. కథకుడు మరల ఇట్లనిరి. అప్పుడు అబూ ఉసయ్యద్ (రజి) వారితో ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్‌ల గృహాలశైలిని మెచ్చుకొన్న విషయం, మా గృహాలను చివరిలో ప్రస్తావించిన విషయం మీకు తెలుసునా? అని అడిగిరి. అందుకు హజ్రత్ సఅద్ (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని ఇట్లు విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం మీరు అన్సార్‌ల గృహాల విశిష్ట శైలిని గూర్చి కొనియాడినట్లు, మా గృహాలను చివరిలో ప్రస్తావించినట్లు తెలిసింది, ఇది నిజమేనా?. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు ఉన్నతులలో పేర్కొనబడడం మీకు శుభసూచికం కదా? అని సమాధానమిచ్చిరి. ఇది సహీ ముస్లిం కథనము. ( సహీ ముస్లిం, కితాబుల్ ఫజాయిల్, .. హదీస్ 1392).

రసూలుల్లాహ్ సల్లల్లాహ అలైహి వసల్లం మదీనాలో తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తూ ప్రవేశించుచుండగా హుజూర్ (స) ను ఆహ్వానించుటకు మదీనా ప్రజలందరు, పురుషులు, స్త్రీలు, పిల్లలు, వృద్ధులు అందరు సనియ్యాతుల్ వదాఅ వద్దకు చేరుకొని హుజూర్ (స)కోసంను ఘనంగా ఆహ్వానించిరి. సనియ్యాతుల్ వదాఅ మదీనా గ్రామానికి సమీపంలో గల ఒక ప్రాంతం పేరు. మదీనా నుండి మక్కా ప్రయాణించువారికి ఇక్కడి చేరుకొని వీడుకోలు చెప్పడం జరుగుతుంది. అందుకే ఈ ప్రాంతానికి సనియ్యాతుల్ విదాఅ అనే పేరు రావడం జరిగింది. చరిత్రకారులు, జీవన విశ్లేషకుల దృష్టిలో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేసిన సమయంలో హుజూర్ (స) ఖుబా ప్రాంతం నుండి మదీనాలో ప్రవేశించిరి. కావున మదీనాలో ఉన్నటు వంటి ఈ ప్రాంతానికి సనియ్యాతుల్ విదాఅ అనే పేరు ఏర్పడింది అని పేర్కొనడం జరిగింది. హజ్రత్ అయిషా (రజి) కథనము మేరకు మదీనా వాసులందరు హుజూర్ (స)ను ఘనముగా ఆహ్వానించసాగిరి. బాలబాలిక లందరు ఆ సమయంలో ఈ పంక్తులను పాడుచుండిరి.

طَلَعَ الْبَدْرُ عَلَيْنَا مِنْ ثَنِيَّاتِ الْوَدَاعِ
وَجَبَ الشُّكْرُ عَلَيْنَا مَا دَعٰى لِلّٰهِ دَاعِ

అనగా నిండు చంద్రుడు మాపై సనియ్యతుల్ విదాఅ ప్రాంతం నుండి వెలుగులీను చుండెను. మాలో అల్లాహ్‌ను పిలుచు వారు ఉన్నంత కాలం అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపడం మాపై విధిగావించబడింది. కొందరు హదీస్ విశ్లేషకులు ఉదా॥ అల్లామా ఇబ్నే హజర్ ఉస్కలాని బుఖారి హదీస్‌ను విశ్లేషిస్తూ ఈ విధముగా తెలియజేసిరి. వారి దృష్టిలో కూడ అనగా హజ్రత్ ఆయిషా (రజి) కథనము మేరకు నేను మీ ముందు చదువి వినిపించిన ఈ పద్య పంక్తులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తున్న సమయానికి చెందినవే అని నిర్ధారించడం జరిగింది. ఎందుకనగా ఆ సమయంలో సనియ్యతుల్ విదాఅ ప్రాంతంలో ప్రజలు పిల్లలు అందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు స్వాగతం పలుకుచుండిరి. ఎందుకనగా సిరియావైపు నుండి మదీనాలోకి ప్రవేశించువారు ఈ ప్రాంతం నుండే ప్రవేశిస్తుంటారు. కావున మదీనా వాసులకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తున్నారన్న విషయం తెలియగానే వారందరు సంతోషంతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు స్వాగతం పలుకుటకు మదీనా నుండి బయటికి చేరుకొనిరి. హజ్రత్ సాయిబ్ బిన్ యజీద్ ఇలా ఉల్లేఖించిరి. నేను కూడ ఇతర పిల్లలతో కలసి తబూక్ నుండి తిరిగి వస్తున్న ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వాగతించుటకు సనియ్యతుల్ విదాఅ ప్రాంతానికి చేరుకుంటిమి. ఇమామ్ బెహఖీ గారు కూడ ఈ విధముగా తెల్పిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తున్న సమయంలో పిల్లలందరు పై పంక్తులను చదువుచూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వాగతించిరి. (ముఅజముల్ బలదాన్, సంపుటి 2, పుట 100,, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్‌రూత్) (జుస్తజూయే మదీనాపుట 403-404, ఓరియంటల్ పబ్లికేషన్స్ లాహొర్ 2007)(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 267, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ) మొత్తానికి చరిత్ర కారులు. జీవిత విశ్లేషకులు అందరి దృష్టిలో అనగా కొందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేయుచున్న సమయంలో అని మరి కొందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తున్న సమయంలో పై పంక్తులు పఠించబడ్డాయని తెలుపడం జరిగింది.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని ప్రయాణము ముగించుకొని మదీనాకు వచ్చేటప్పుడు మొదట మస్జిద్‌నకు చేరుకొని రెండు రకాతులు నమాజ్ చేదివేవారు. కావున వారు తబూక్ నుండి తిరిగి వచ్చినప్పుడు మదీనాలో ఉదయం పొద్దెక్కిన తర్వాత ప్రవేశించిరి. కనుక మొదట మస్జిద్‌లో రెండు రకాతుల నమాజ్ చదివిరి. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 5, పుట 414, హదీస్ 15865, ప్రచురణ ఆలముల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1988).

నమాజ్ తర్వాత ప్రజలతో మాట్లాడుటకు వారు మస్జిద్‌లో ఆగిపోయిరి. అనగా రెండు రకాతుల నమాజ్ సల్పిన తరువాత అక్కడే కూర్చొని ఉండిరి. ఉద్దేశపూర్వకంగా యుద్ధంలో పాల్గొని వారు కూడ వారిని కలిసేందుకు వచ్చిరి. ఏ కారణంలేకుండా కూడ ఇంట్లోనే ఉన్నవారు ఆ సమయంలో హుజూర్ (స) ముందుకు వచ్చి ఏదో ఒక కారణంను తెల్పేవారు. ఇలాంటి వారి సంఖ్య సుమారు 80 వరకు ఉండేది. వారు చెప్పేవన్ని తప్పుడు కారణాలు అని తెలిసి కూడ వారు సల్లల్లాహు అలైహి వసల్లం వారి బాహ్య సాకులను విని ఆమోదించేవారు. వారిని క్షమించివేస్తూ వారి బైఅత్ తీసుకునేవారు. వారి కొరకు క్షమాపణ యాచించేవారు. (సహి బుఖారి, కితాబుల్ మఘాజి, హదీస్ 4418),

కాని ఇంతకు ముందు వివరంగా తెలిపినట్లు హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్యహ్, హజ్రత్ మురారహ్ బిన్ రబీ, హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ ఎలాంటి బూటకపు సాకు చెప్పలేదు. కావున వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అసంతృప్తిని సహించవలసి వచ్చెను. చాలా రోధించిరి, వినయము వహించిరి. అల్లాహ్ తఆలా ఆస్థానములో క్షమాపణలు యాచించిరి, మొకరిల్లిరి. అనంతరం వారి క్షమాపణను ఆమోదించినట్లు అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ ప్రకటించెను.

ప్రస్తావించబడనున్న రెండవ అనుచరుల పేరు హజ్రత్ మురారహ్ బిన్ రబీ ఆమిరీ(రజి). హజ్రత్ మురారహ్ బిన్ రబీ ఆమిరీ (రజి) తండ్రిపేరు రాబిఇ బబిన్ అద్ది. వీరి తండ్రి పేరు రబిఇ మరియు రాబిఅ అని ఽకూడ పేర్కొనడం జరిగింది. హజ్రత్ మురారహ్ బిన్ రాబిఅ అన్సార్ తెగ ఔస్ వంశమైన బనూ ఆమర్ బిన్ ఔఫ్‌నకు చెందిన వారు. కాని మరొక కథనములో వారు బనూ అమ్రూ బిన్ ఔఫ్ కూటమికి చెందిన ఖుజాఅ తెగకు చెందందినవారని తెలుస్తుంది. ఖుజాఅ అరబ్‌కు చెందిన ప్రముఖ తెగలలో ఒకటి. ఈ తెగ వారు మదీనా నుండి 10 ఘడియల దూరంలో ఖురాఅ అనే ప్రాంతంలో నివసించేవారు. మదాయిన్ స్వాల్హా తెగవారికి పశ్చిమాన జీవించేవారు. (ఉసదుల్ ఘాభా ఫి తమీజుస్సహాబ, సంపుటి 5, పుట 129, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003), (అల్ అసాబ ఫి మాఅరుఫతు స్సహాబ, సంపుటి 6, పుట 52, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995), (ప్రారహాంగ్ సీరత్, పుట 237, ప్రచురణ జవార్ అకాడమి పబ్లికేషన్ కరాచి 2003).

బదర్ యుద్ధములో పాల్గొను అనుగ్రహము హజ్రత్ మురారహ్ బిన్ రబీ ఆమిరీకి లభించినది. బుఖారి, అనుచరుల చరిత్ర సంఘటనలలో వీరు బదర్ యుద్ధములో పాల్గొన్న ప్రస్తావన గలదు. కాని ఇబ్నే హష్షామ్ మాత్రం వీరు బద్రి అనుచరులు కారని పేర్కొన్నారు. ఇంతకు ముందు ప్రస్తావించబడినట్లు తబూక్ యుద్ధములో పాల్గొనని ముగ్గురు అనుచరులలో వీరు కూడ ఒకరు. వీరిని గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లోని అత్తౌబౌహ్: 118వ సూక్తిలో ఈ విధముగా తెల్పినాడు.

وَعَلَى الثَّلَاثَةِ
الَّذِيْنَ خُلِّفُوْا حَتّٰى إِذَا ضَاقَتْ عَلَيْهِمُ الْأَرْضُ بِمَا رَحُبَتْ وَضَاقَتْ عَلَيْهِمْ أَنْفُسُهُمْ
وَظَنُّوْا أَنْ لَّا مَلْجَأَ مِنَ اللّٰهِ إِلَّا إِلَيْهِ ثُمَّ تَابَ عَلَيْهِمْ لِيَتُوْبُوْا إِنَّ اللّٰهَ هُوَ التَّوَّابُ الرَّحِيْمُ

వారి ముగ్గురిని క్షమించుతూ అల్లాహ్ వారిపై తన కరుణను కురిపించాడు. వారు వెనుకబడి ఉన్నందున వారికి అన్ని రకాలుగా సౌకర్యాలు ఉన్నప్పటికి వారు అసౌకర్యముగా ఇబ్బందిగా భావించుకోసాగిరి. అల్లాహ్ తప్ప మరేక్క ఆశ్రయము లేదని వారు భావించారు. అందువలన వారు క్షమించమని అతని వైపు మళ్ళిరి. ఫలితముగా వారు క్షమించబడుదరని భావించిరి. నిశ్చయముగా అల్లాహ్ తాలాయే వారిని క్షమించువాడు, అతడే పదే పదే కరుణించువాడు.

నేను ముందుగా తెల్పినట్లు వీరు వెనుక బడిన వారు. హజ్రత్ కాఅబ్ బిన్ మాలిక్ (రజి), హజ్రత్ మురారహ్ బిన్ రబిఅ (రజి), హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్య (రజి). వీరు ముగ్గురు అన్సార్‌లే.

కావున ఈ విషయము గురించి హజ్రత్ మురారహ్ ప్రస్తావన విడిగా లేదు. హజ్రత్ కాఅబ్ బిన్ మాలిక్ (రజి) ప్రస్తావనయే గలదు. హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్యహ్ గురించి హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ తెలిపిన వివరములే వున్నవి. వాటిని నేను గత ఖుత్బాలో ప్రస్తావించితిని.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు అత్బ బిన్ ఘజ్వాన్(రజి) .వీరికి అబూ అబ్దుల్లాహ్ మరియు ఘజ్వాన్ అనే పేర్లు కూడ గలదు. హజ్రత్ ఉత్బా (రజి) బనూ నౌఫిల్ బిన్ అబ్దే మున్నాఫ్ తెగకు మిత్ర పక్షకులు. హజ్రత్ ఉత్బా (రజి) తండ్రి పేరు ఘజ్వాన్ బిన్ జాబిర్. నేను ముందుగా తెల్పినట్లు హజ్రత్ ఉత్బా (రజి)కు అబూ అబ్దుల్లాహ్‌యే గాకుండా ఘజ్వాన్ అనే పేరు కూడ గలదు. హజ్రత్ అత్బా (రజి) అర్ద బిన్త్ హారిస్‌ను వివాహం చేసుకొనిరి. హజ్రత్ అత్బ స్వయముగా ఇట్లు తెలిపిరి. మొట్ట మొదట ఇస్లాం స్వీకరించి, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసిన మొదటి ఏడుగురులలో నేను కూడ ఒకడిని. ఇబ్నె అసిర్ ప్రకారము హజ్రత్ అత్బ ఎబిసీనియా వైపు ప్రస్థానము చేసినప్పుడు వారి వయసు 40 సం॥లు వుండెను. ఇబ్నే సఅద్ ప్రకారం మదీనా ప్రస్థాన సమయంలో వీరి వయస్సు 40 సం॥. మొత్తానికి వారు ఎబిసీనియా నుండి మక్కాకు తిరిగి వచ్చినప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అప్పటికి మక్కాలో నివాసముండిరి. అనంతరం వారు హజ్రత్ మిఖ్దాద్‌తో కలిసి మదీనాకు ప్రస్థానము చేసిరి. వీరు ఇరువురు ప్రారంభ

కాలంలో ఇస్లాంను స్వీకరించినవారే.(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహబ, సంపుటి 3, పుట 558-559, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్‌రూత్ 2003).(అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 72, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990),

హజ్రత్ అత్బాబిన్ ఘజ్వాన్ (రజి) మరియు హజ్రత్ మిఖ్దాద్ బిన్ అస్వద్ (రజి) ఇరువురు మదీనాకు ప్రస్థానం చేయు ప్రస్తావన ఈ విధముగా గలదు. వారు సమయం చూసుకొని ముసల్మానులలో కలిసిపోవడం కొరకు మక్కాకు చెందిన ఖురైష్‌ల సైన్యంతో బయలుదేరిరి. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ (రజి) నాయకత్వంతో రాబిఘ్ నగరానికి తూర్పు దిక్కున 55 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి సనియ్యతుల్ మరాఅ ప్రాంతానికి ముసల్మానుల సైన్యాన్ని పంపించారు. మదీనా నుండి సుమారు ఈ ప్రాంతం 200 కిలోమీటర్ల దూరంలో గలదు. ఆ ప్రాంతానికి ముసల్మానుల సైన్యం బయలుదేరింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సైన్యాన్ని ఆ ప్రాంతానికి పంపించారు. ఖురైష్‌ల సైన్యానికి అక్రమ బిన్ అబూజహల్ నాయకత్వం వహించుచుండిరి. ఈ ఇరు సైన్యాలు యుద్ధం చేయలేదు. కేవలం హజ్రత్ సఅద్ బిన్ అబి వకాస్ (రజి) ఒక బాణమునే విసిరారు. దైవ మార్గములో వారి తరుపున అదే మొదటి బాణము. ఆ రోజు ఉత్బా బిన్ ఘజ్వాన్ (రజి) మరియు హజ్రత్ మిఖ్దాద్ (రజి) ఇరువురు పరుగెత్తుకుంటూ ముస్లిం సైన్యంలో కలిసిరి. (అల్ ఇస్తియాబ్ ఫి మాఅరుఫతు స్సహాబ, సంపుటి 4, పుట 1480-1481, దారుల్ జీల్ బెహ్‌రూత్ ) వారు అవిశ్వాసుల సైన్యంతో కలిసి వచ్చిరి. కాని హజ్రత్ మిఖ్దాద్ (రజి) విషయంలో ప్రస్తానం చేసినట్లుగా వారు పరుగెత్తుకుంటూ వచ్చి ముస్లిం సైన్యంలో చేరిరి.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఖడ్గపు యుద్ధము ప్రారంభమయ్యిన సమయం, కారణం, మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎదుర్కొంటున్న యుద్ధాలను గూర్చిఈ విధముగా పేర్కొన్నారు. ఖడ్గ యుద్ధమునకు అనుమతించు పవిత్ర ఖుర్‌ఆన్ మొదటి సూక్తి హిజ్రి 2వ సం॥ సిఫర్‌లో నెలలో 12వ తేదీన ఆవతరించెను. అనగా దాడులను ఎదుర్కొనుటకు తగిన అనుమతి సంజ్ఞ పూర్వకముగా ప్రస్థానపు సూక్తిలో తెలియపర్చినప్పటికి దాని అనుమతిని గూర్చిన స్పష్టమైన ఆదేశాలు హిజ్రి 2వ సంవత్సరం సిఫర్ నెలలో అవతరించబడింది. అప్పటి వరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో స్థిరనివాసం ఏర్పాటు చేయవలసిన కార్యక్రమాలన్ని పూర్తి చేశారు. ఆ తరువాత అలా జీహాద్‌ను గూర్చిన ఆదేశాలు జారి అయ్యాయి. అవిశ్వాసుల దాడి నుండి ముస్లిములను రక్షించుటకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నాలుగు ప్రణాళికలు రచించిరని చరిత్ర ద్వారా తెలుస్తున్నది. అవి వారి గొప్ప రాజకీయ ప్రతిభ, యుద్ధము దూరదృష్టికి నిదర్శనము. ఆ ప్రణాళికలు ఇట్లు గలవు.

ఒకటి: వారు స్వయముగా ప్రయాణించి చుట్టు ప్రక్కల తెగలతో పరస్పరం చర్చించి శాంతి ఒప్పందములు కుదుర్చుకొనడం మొదలు పెట్టిరి. తద్వారా మదీనా చుట్టు గల ప్రాంతముల వలన ప్రమాదము జరిగే అవకాశము లేకుండెను. ఈ విషయంలో హుజూర్ (స) ప్రత్యేకించి సిరియా మార్గము గుండా మక్కా వెళ్ళు మార్గములో ఉన్నటువంటి వివిధ తెగలవారితో శాంతి ఒప్పందములు చేసుకొనిరి. ఎందుకనగా ప్రతి ఒక్కరు అర్థము చేసుకొను విషయమేమనగా, వారికి అనుబంధముగా ఉన్నటువంటి వీరితో మక్కాకు చెందిన ఖురైష్‌లు ముసల్మానులకు వ్యతిరేకముగా వారితో పూర్తి స్థాయిలో సహాయం తీసుకోవచ్చును. వీరితో శత్రుత్వము ముసల్మానులకు చాలా పెద్ద నష్టమును చేకూర్చవచ్చును.


రెండవది: సమాచారము తెలుసుకొనుటకు, నిఘా పెట్టుటకు చిన్న చిన్న బృందములను మదీనాలోని విభిన్న ప్రాంతములకు పంపడం మొదలు పెట్టిరి. తద్వారా వారికి ఖురైషీల, వారి మిత్ర పక్షముల కదలికల గురించి తెలిసేది. ముస్లిములు నిర్లక్ష్యములో లేరని ఖురైషీలకు కూడ తెలిసేది. ఈ విధంగా మదీనాపై అకస్మాత్తుగా దాడి జరిగి అవకాశము లేకుండెను.

మదీనా చేరుకున్న తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకున్న ముఖ్యమైన మూడవ చర్య ఏమిటనగా, ఈ బృందములను పంపుటలో దాగి వున్న మరో విషయమేమనగా చుట్టు ప్రక్కల నివాసముంటున్న బలహీన ముస్లిములు సైతం మదీనాకు వచ్చి ముస్లిములతో కలిసి పోయే అవకాశ ముండెను.ఎందుకనగా మక్కాలో అప్పటి వరకు అనేకులు మనస్సులో ఇస్లాంను స్వీకరించినప్పటికి ఖురైష్‌ల దౌర్జన్యానికి భయపడి బహిరంగముగా ఇస్లాంను ప్రకటించలేదు. అంతేగాకా వారి బలహీనత మరియు పేదరికం వలన వారు ప్రస్థానం చేయు సామర్థ్యంను కూడ కలిగి లేకుండిరి. ఎందుకనగా అలాంటి వారు ఖురైష్‌లను బలవంతముగా ప్రస్థానం చేయకుండా అడ్డుకునేవారు. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు.

وَمَا لَكُمْ لَا تُقَاتِلُوْنَ فِيْ سَبِيْلِ اللّٰهِ وَالْمُسْتَضْعَفِيْنَ مِنَ
الرِّجَالِ وَالنِّسَاءِ وَالْوِلْدَانِ الَّذِيْنَ يَقُوْلُوْنَ رَبَّنَآ اَخْرِجْنَا مِنْ هٰذِهِ الْقَرْيَةِ الظَّالِمِ اَهْلُهَا وَ
اجْعَلْ لَّنَا مِنْ لَّدُنْكَ وَلِيًّا وَّاجْعَلْ لَّنَا مِنْ لَّدُنْكَ نَصِيْرًا (النساء:76)

అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్ ధర్మమును రక్షించుకొనుటకు మీరు యుద్ధం చేయకుండా ఆపుటకు గల కారణాలు ఏమియును లేవు. బలహీన స్థితిలో ఉన్నటు వంటి పురుషులు, స్త్రీలు, పిల్లలు కోసం పోరాడుము. పైగా వారు ఈ విధముగా దుఆలు చేయుచున్నారు. ఓ మా సంరక్షకుడా!, మాపై దౌర్జన్యము చేయునట్టి ఈ నగర వాసుల నుండి మమ్ము దూరముగా తీసుకెళ్ళుము. మాలాంటి నిస్సహాయులపై నీ వైపు నుండి ఒక సహాయకుడిని, శ్రేయోభిలాషిని అందించుము. (నిసా: 76).

కావున ఆయా బృంధాలను పంపుటలో ఒక నిజం దాగియున్నది. ఇలాంటి క్రూర జాతి నుండి వారికి మోక్షము లభించును. అనగా ఇటువంటి వారు ఖురైషీల బృందములతో కలిసి మదీనాకు సమీపములో చేరుకొని, అవకాశము లభించినప్పుడు పారిపోయి ముస్లిము బృందములలో కలిసి పోయేవారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) ఇలా వ్రాసిరి. ఈ విషయంలో చరిత్ర చెప్పు నిజమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉబైదహ్ బిన్ హారిస్ ఆధ్వర్యంలో మొదటి బృందమును పంపినప్పుడు, అక్రమా బిన్ అబూజహల్ నాయకత్వంతో వస్తున్నటు వంటి ఖురైష్‌ల వారికి తారసపడెను. ఆ సమయంలో మక్కాకు చెందిన ఇరువురు ముస్లింలు ఖురైష్‌ల సైన్యంతో కలసి మక్కా నుండి బయలు దేరి వచ్చి సమయం చూసుకొని ముసల్మానులతో కలిసిపోవడం జరిగింది. ఈ క్రమములో ఒక కథనము ఈ విధముగా గలదు. ఆ బృందం ఎప్పుడైతే ఖురైష్‌ల సైన్యానికి తారసపడిందో ఆ సమయంలో హజ్రత్ మిఖ్దాద్ బిన్ అమ్రూ, మరిఉ ఉత్బా బిన్ ఘజ్వాన్ (రజి) బనూ జుహైరహ్ మరియు బనూ నౌఫిల్‌కు చెందిన తెగల వారు అవిశ్వాసుల నుండి పారిపోయి వచ్చి ముసల్మానులలో కలిసిపోయిరి. ఈ ఇరువురు వ్యక్తులు ముసల్మానులు. కేవలం వారు వారి బలహీనతల వలన ఖురైష్‌ల సైన్యంను అడ్డుపెట్టుకొని ముసల్మానులలో కలిసిపోవుటకు వచ్చిరి. కావున ఈ బృందాలను పంపుటలో దాగివున్న ఆంతర్యము కూడ ఒకటి ఇదే. అనగా దౌర్జన్యం చేయునట్టి ఖురైష్‌ల నుండి తమను తాము రక్షించుకొనుచు

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్ 9949356387
Love for All Hatred for None

మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

హజ్రత్ అమీరుల్ మోమినీన్

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.” (ఖుత్బా జుమా 1 జనవరి 216)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag*

ముసల్మానులలో కలిసిపోవుటకు బలహీన ముస్లింలకు అవకాశంను కల్పించుచుండిరి.

నాలుగవది: మక్కా నుండి సీరియాకు ప్రయాణించే ఖురైషీల వ్యాపార బృందములను నిలువరించసాగిరి. ఎందుకనగా ఈ బృందములు ప్రయాణిస్తు మార్గములో వున్నటువంటి తెగలను ముస్లిములకు విరుద్ధముగా రెచ్చగొట్టే వారు.కావున మదీనాకు చుట్టు ప్రక్కల ఉన్నటువంటి ఈ తెగల వారిలో ముసల్మానులకు వ్యతిరేకముగా శత్రుత్వమును పెంచడం చాలా భయంకరమైన పరిణామాలకు దారి తీస్తుందనే విషయం అందరికి తెలిసిందే.

మరో విషయమేమనగా ఈ బృందములు ఎల్లప్పుడు ఆయుధములు ధరించి వుండేవి. ఇటువంటి బృందములు మదీనాకు సమీపములో ప్రయాణించుట ప్రమాదమునకు ఒక సూచిక అని అందరికి తెలిసినదే. మూడవ విషయమేమనగా ఖురైష్‌ల ప్రధాన ఆదాయము వ్యాపారముపైనే ఆధారపడి వుండెను. ఖురైషీలను ఓడించుటకు, వారి క్రూర చర్యల నుండి వారిని నిలువరించుటకు, వారిని శాంతికి ఒప్పించుటకు వారి వ్యాపార మార్గము మూసివేయుట అత్యంత ముఖ్యమైన, ప్రభావశాలి విషయము. తుదకు శాంతి ఒప్పందమునకు ఖురైషీలను ఒప్పించిన విషయములలో అతి ముఖ్యమైన విషయము వారి వ్యాపార బృందములను నిలువరించుటయే అని చరిత్ర ద్వారా తెలుస్తున్నది.

ఇవియే గాకుండా మరొక కారణం ఏమిటనగా, ఖురైష్‌లు వారి వ్యాపారంలో వచ్చినటు వంటి లాభమును ముసల్మానులకు వ్యతిరేకముగా ఖర్చు చేసేవారు. కొన్ని సందర్భాలలో ప్రత్యేకించి కేవలం ముసల్మానులను నాశనం చేయాలనే ఉద్దేశంతోనే వ్యాపార బృంధాలను పంపేవారు. అలా వచ్చిన ధనము మొత్తంను ముసల్మానులకు వ్యతిరేకముగా ఖర్చుచేసేవారు. ఇలాంటి పరిస్థితులలో ఆయా వ్యాపార బృంధాలను అడ్డుకోవడం సమంజసమేనని ప్రతి ఒక్కరు గ్రహించగలరు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్, పుట 323-324)

సరియా ఉబైదహ్ బిన్ హారిస్ (రజి)లో హజ్రత్ ఉత్బా ఖురైష్‌ల నుండి పారిపోయి ముసల్మానులలో వచ్చి చేరిరి. దానికి చెందిన వాస్తవము ఈ విధముగా గలదు. కొంత భాగాన్ని నేను గత జుమా ప్రసంగంలో ప్రస్తావించడం జరిగింది. మొత్తానికి ఇక్కడ నేను మరి కొంత భాగాన్ని మీ ముందు ప్రస్తావించెదను. హిజ్రి రెండవ సంవత్సరము రబీవుల్ అవ్వల్ మాసం ప్రారంభములో ఆం హ జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ ముత్తలబి గారి నాయకత్వంలో 60, 70 మంది గల ఒక సవారులు గల ముహాజిర్ల బృందాన్ని పంపివేసిరి. ఈ బృందాన్ని పంపడానికి గల కారణం కూడ మక్కాకు చెందిన ఖురైష్‌ల దాడులను ఎదుర్కొనుటకు, వాటిని నిలువరించుటయే లక్ష్యమై ఉండెను. నేను సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌ను ఆధారము చేసుకొని తెల్పుచున్నాను. కావున ఈ క్రమంలో హజ్రత్ ఉబైదహ్ (రజి) మరియు వారి మిత్రులు కొంత దూరం ప్రయాణించి సనియ్యతుల్ మిర్‌అకు చేరుకున్నప్పుడు ఆయుధములు ధరించిన ఖురైషీల రెండు వందల నవయువకులు ఇక్రమ బిన్ అబూజహల్ నాయకత్వములో విడిది చేసుకొనికి వుండిరి. ఇద్దరు పరస్పరం తారస పడిరి. కొద్ది సేపు బాణాలు విసురుకున్నారు. ముస్లిముల వెనుక వారి సహాయ మునకు ఇంకా కొందరుండవచ్చుననే అనుమానముతో అన్యారాధకులు అక్కడి నుండి పారిపోయిరి. అయినా కూడ ముసల్మానులు వారిని వెంబడించలేదు. కాని అన్యారాధకుల బృందము నుండి ఇద్దరు వ్యక్తులు అనగా మిఖ్దాద్ బిన్ అమర్, అత్బ బిన్ ఘజ్వాన్ వచ్చి ముస్లిములలో కలిసి పోయిరి. వారు మనసులో ఇస్లాం స్వీకరించినను బలహీనత వలన ఖురైషీలతో భయపడుచు ప్రస్థానము చేయలేకపోతుండిరి. కావున సమయం చూసుకొని ముసల్మానులలో కలిసిపోవాలనే ఉద్దేశంతోనే వారు వారితో వచ్చినట్లు లిఖించబడింది. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియజేసిరి. బహుశా ఈ ఘటణయే వారిని భయభ్రాంతులకు గురి చేసి ఉండవచ్చును. పైగా వారు ఈ ఘటణను అపశకునంగా భావించి అక్కడి నుండి పారిపోవచ్చును. ఖురైష్‌ల ఈ బృందం నిశ్చయముగా వ్యాపార బృందం కాదని చరిత్రకారులు పేర్కొనడం జరిగింది. ఈ విషయమును గూర్చి ఇబ్నే ఇస్‌హాఖ్ ఆ బృందాన్ని ఒక గొప్ప సైన్యంగా పేర్కొనడం జరిగింది. ఒక ప్రత్యేక ఉద్దేశంతోనే వారు మదీనావైపుకు వచ్చారు. పైగా వారు సదుద్దేశంతో రాలేదని అందరికి అర్థమవుతుంది. దేవుని దయ వలన ముస్లిములు జాగరూకులుగా వున్నారని, తమలోని కొందరు వ్యక్తులు వెళ్ళి ముస్లిములతో కలుస్తున్నారని చూసి అన్యారాధకులు ముస్లిములతో యుద్ధము చేయుటకు సాహసించలేక పోయిరి. ఇది అల్లాహ్ తఆలా శుభము. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 328-329).

హజ్రత్ అత్బ బిన్ ఘజ్వాన్, వారు స్వాతంత్ర్యమిచ్చిన బానిస హబ్బాబ్ మక్కా నుండి మదీనాకు ప్రస్థానము చేసినప్పుడు తబ్ఖాతుల్ కుబ్రాలోని ఒక కథనము ప్రకారము ఖబా ప్రాంతములో వారు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సల్మా అజ్లాని వద్ద నివాసముండిరి. అనంతరం హజ్రత్ అత్బ మదీనాకు చేరుకున్నప్పుడు వారు హజ్రత్ ఇబాద్ బిన్ బషర్ వద్ద నివాసముండిరి. హజ్రత్ అత్బ బిన్ ఘజ్వాన్ మరియు హజ్రత్ అబూదజానా మధ్య రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదర సంబంధము కుదిర్చిరి. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 73, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 1990), (సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హాష్షామ్, పుట 220, ప్రచురణ దార్ ఇబ్నే హజమ్, బెహారూత్ 2009)

హజ్రత్ అత్బ బిన్ ఘజ్వాన్ గురించి మరి కొన్ని విషయములున్నవి. వాటిని నేను ఇన్‌షాఅల్లాహ్ వచ్చే ఖుత్బాలో ప్రస్తావింతును.

ఇప్పుడు నేనొక ప్రకటన చేయదలచితిని. మేము దినపత్రిక అల్‌ఫజల్ వెబ్ సైట్ ప్రారంభించినాము. దీనిని గూర్చి తెలియపర్చుదును. అదే విధముగా రెండు పరోక్ష జనాజ నమాజ్‌లు కూడ చదువించెదను. వారిని గూర్చి తెలుపెదను.

అల్‌ఫజల్‌కు 106 సం॥లు పూర్తి అయిన సందర్భమున లండన్ నుండి అల్‌ఫజల్ ఆన్‌లైన్ ఎడీషన్ మొదలైనది. ఈ పత్రికను నేటికి 106 సం॥ల క్రితం హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు అనుమతి, ప్రార్థనలతో 18 జూన్ 1913 తేదీన ప్రపారంభించిరి. పాకిస్తాన్ ఏర్పడిన తర్వాత కొంత కాలము వరకు లాహెూర్ నుండి ముద్రించబడినది. అనంతరం హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు నాయకత్వములో ఇది రబ్వా నుండి వెలువడడం మొదలైనది. ఈ ప్రాచీన దిన పత్రిక అల్‌ఫజల్ ఆన్‌లైన్ ఎడిషన్ 13 డిసంబర్ 2019 నుండి పునఃప్రారంభగుచున్నది. ఇది ఇంటర్నెట్ ద్వారా ప్రపంచములోని ప్రతి చోట ఎంతో సులభంగా లభ్యమగును. జుమా తర్వాత దీని ప్రారంభోత్సవము జరుగును. మొదటి సంచిక కూడ ఆ వెబ్‌సైట్‌లో అందుబాటులో గలదు. ఇక్కడి మన కేంద్రీయ ఐ.టి బృందం వారు ఈ వెబ్‌ను తయారు చేయడంలో కీలక పాత్ర పోషించారు.

ఇందులో అల్ ఫజల్ ప్రాముఖ్యత, లాభములను గూర్చి ఎన్నో


**ఇమామ్ వాఖ్యములు**

**“ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు”**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

**ఇమామ్ వాఖ్యములు**

**“ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును”**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

విషయాలు ఇందులో గలవు. అల్లాహ్ వాక్యముల పేరుతో అందులో పవిత్ర ఖుర్ఆన్‌కు చెందిన సూక్తులు గలవు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాల పేరుతో అహదీస్‌లు గలవు. ఉపదేశముల పేరుతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనలు గలవు. అదే విధముగా కొందరు అహ్మదీయ పండితుల వ్యాసములుకూడ గలవు. నజాలు, పద్యాలు, కవితలు వంటివి కూడ ప్రముఖ అహ్మదీయులవి అందుబాటులో గలవు. ఈ పత్రిక వెబ్‌సైట్‌లోనే గాకుండా ట్విట్టర్‌లో గలదు. ఎండ్రైడ్ ఆప్ కూడ ఇందుకు అనుగుముగా గలదు. ఈ సంచిక ఇకపై దినపత్రికగా కూడ వెలువడుతుంది. కావున ఉర్దు చదవడం వచ్చిన వారందరు ఇంటర్ నెట్ ద్వారా ఈ పత్రిక ద్వారా ప్రయోజనంను పొందవచ్చును. అంతేగాకుండా వ్యాసకర్తలు, అహ్మదీయ కవులు కూడ తమ వంతు సహాయంను అందించవచ్చును. ఉత్తమమైనవి, అన్వేషణ భరితమైన రచనలను ఈ సంచికలో ప్రచురించడం జరుగుతుంది. ఈ వెబ్ సైట్‌లో ప్రతి రోజు రోజువారి సంచిక పిడిఫ్ చేసి అందులోబాటులో ఉంచడం జరుగుతుంది. ఈ సంచికను చదవడంతో పాటు డౌన్‌లోడ్‌కూడ చేసుకోవచ్చును. ప్రింట్ తీసుకొని చదువాలని భావించిన వారు ప్రింట్ కూడ తీసుకోవచ్చును. మొత్తానికి ఈ రోజు ఈ సంచికను ప్రారంభించడం జరుగుతుంది. ఇన్షాఅల్లాహ్. సోమవారం రోజున జుమా ప్రసంగం మొత్తం ఇందులో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడం జరుగుతుంది. నూతన జుమా ప్రసంగం యొక్క సారంశం కూడ అందుబాటులో ఉండును. ఇన్షా అల్లాహ్ జుమా తరువాత దీనిని ప్రారంభించడం జరుగుతుంది.

ఇప్పుడు నేను ఇద్దరు మృతుల జనాజ నమాజ్‌ను చదివింతును. ఇన్షాఅల్లాహ్. వీరిలో మొదటి జనాజ గౌ॥ కీ॥ శే॥ మిర్జా హఫీజ్ అహ్మద్ గారి సతీమణి గౌ॥ సయ్యదహ్ తన్వీరుల్ ఇస్లాం గారిది. వీరు 7 డిసంబర్ తేదీన 91 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. اناللهواناالیہراجعون అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు వసియ్యత్ చేసి వుండిరి. వీరి వివరాలు ఈ విధముగా గలవు. వీరి తండ్రి పేరు మీర్ అబ్దుస్సలాం. మృతురాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిరకాల వినయులైన అనుచరులు హజ్రత్ మీర్ హుసాముద్దీన్ మునిమనువరాలు. హజ్రత్ సయ్యద్ మీర్ హామిద్ షా గారి మనువరాలు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు తఆలా అన్‌హు కోడలు.

హజ్రత్‌మీర్ హుస్సామొద్దీన్ గారు చాలా పేరు గాంచిన అనుచరులు. 1928 సం॥లో సియాల్కోట్‌లో జన్మించిరి. సియాల్కోట్‌లో వీరు చాలా పేరుగాంచిన వైద్యులు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సియాల్ కోట్‌లో ఉన్న సమయంలో వీరు వైద్యంతో పాటు నాటు మందులు కూడ తయారు చేసేవారు. ఆ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వీరి గృహములోని ఒక భాగములోనే నివాసముండేవారు. 1877లో హజ్రత్ అఖ్దస్ గారు సియాల్‌కోట్‌లో నివాసం ఉండేవారు. హజ్రత్ అఖ్దస్ గారి పావనమైన జీవనంను చూసిన వీరు, వీరు సత్యవంతులైనందున, అర్థం, అవగాహనలు కల్గి యున్నందున, దైవ తేజస్సుతో భాగం పొందినందున హజ్రత్ అఖ్దస్‌మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానం చేసిన వెంటనే వీరు స్వీకరించిరి. సియాల్‌కోట్‌లోని ఏ ఏ గృహస్థులు జమాఅత్‌లో చేరినారో వారిలో సత్యత, విధేయత గల ఈ కుటుంబ సభ్యులు కూడ గలరు.

(అహ్మద్ అలైహిస్సలాం సీరత్ వ సవాహాల ముకర్రమ్ సయ్యద్ ముబష్షిర్ అహ్మద్ అయాజ్. గారు సంపుటి 2, పుట 468)

హజ్రత్ సయ్యద్ మీర్ హామిద్ షా గారు డిసెంబర్ 29, 1890లో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిరి. రిజిష్టర్ బైఅత్ ప్రకారం వీరి పేరు 213వ సంఖ్యపై గలదు. వీరి భార్య ఫిరోజ్ భేగం సాహెబా గారి సంఖ్య 246. వీరు ఫిబ్రవరి 7, 1892లో బైఅత్ చేశారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వీరి పేర్లను తమ పుస్తకాలలో ప్రస్తావించిరి. ఇజాలే అవ్‌హాం, ఆస్మాని ఫైసలా, ఆయినా కమాలాతే ఇస్లాం, తోహ్‌ఫా ఖైసరియా, సిరాజే మునీర్, కితాబుల్ బరియ్యా, హఖీఖతుల్ వహి, మరియు మల్ఫూజాత్ సంపుటి 5లో అనేక చోట్ల తమ వినమ్రులను గూర్చి, సత్యవంతులను గూర్చి జల్సాలో పాల్గొన్నవారిని గూర్చి, చందా దారుల పేర్లలో, జల్సా డైమండ్ జూబ్లి మరియు శాంతియుత జమాఅత్ సభ్యుల పేర్లలో వీరి పేర్లను ప్రస్తావించడం జరిగింది. (తీన్ సౌ తేరా అస్‌హాబ్ సిద్‌ఖ్, రచయిత నస్రుమినల్లాహ్ ఖాన్, ఆసీం జమాలి, పుట 42-43).

మొత్తానికి ముకర్రమ సయ్యద తన్వీరుల్ ఇస్లాం గారు వారి సంతానానికి చెందినవారు. వీరు 1928లో వీరు సియాల్‌కోట్‌లో జన్మించారు. ఆ తరువాత జనవరి 1948లో వీరి వివాహము మిర్జా హఫీజ్ అహ్మద్ గారితో జరిగెను. ఈ విధంగా వీరు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు తఆలా అన్‌హు కోడలైరి. 1956 సం॥ నుండి 2008 సం॥ వరకు వీరు వివిధ సమయములలో సుమారు 48 సం॥లు కేంద్ర లజ్నా ప్రదర్శన కార్యదర్శిగా సేవలందించిరి. ఇలాంటి అనేక సేవలు వీరు అందించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు తఆలా అన్‌హుతో వీరికి చాలా ప్రేమ పూర్వక సంబంధముండెను. తహజ్జుద్ పట్ల చాలా శ్రద్ధ చూపేవారు. వారు మృతి చెందిన రాత్రి కూడ మూడు గం॥లకు సమీపములో వారు తహజ్జుద్ నమాజ్ చదివి, నిద్ర పోయిరి, ఆ తరువాత అదే స్థితిలో వారు మృతి చెందిరని వారి సేవకురాలు తెలిపెను. ఇదే స్థితిలో వారు మృతి చెందిరి. వారి కుమార్తే ఇట్లనిరి. మా తల్లి గారు మాతో ఇట్లనిరి. నేను వివాహం చేసుకొని మొట్ట మొదటి సారి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) ఇంటికి కోడలిగా వచ్చినప్పుడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) మరియు హజ్రత్ ఉమ్మే తాహిరా (రజి) లు నన్ను ఎంత అప్యాయతతో చూశారనగా నాకు నా పుట్టినిల్లే గుర్తుకు రాలేదు. ఆపై వారు చాలా విషయాలను తెల్పినారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) తెల్పిన విషయాలు వీరికి చాలా బాగా గుర్తుండిపోయాయి. వీరికి చాలా మంచి జ్ఞాపక శక్తి గలదు. అల్లాహ్ తఆలా వారిని క్షమించి, కరుణించి, వారి స్థాయి అంతస్థులను పెంచుగాక!

రెండవ జనాజ కీ॥ శే॥ సిస్టర్ హాజ షకూరహ్ నూరియా అమెరికా గారిది. వీరు డిసంబర్ 1వ తేదీన తుది శ్వాస విడిచిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు 1927 సం॥లో జన్మించిరి. బాల్యము వాషింగ్టన్ డి.సి.లో గడిపిరి. 1960వ సంవత్సరము మధ్య కాలంలో వీరు హైస్కూల్‌లో చరిత్రను బోధించు ఉపాధ్యాయురాలిగా సేవలందించిరి. ఆ తరువాత ప్రపంచ చరిత్ర అనే అంశంలో ఎం.ఏ పూర్తి చేశారు. ఆ తరువాత వారు పదవి విరమణ చేసిన తరువాత ప్రోటేస్టేంట్ మిష్నరిగా బాధ్యతలు చేపట్టాలనే కోరిక వీరికి ఉండేది. కాని తరువాత వీరికి హజ్రత్ ఏసు క్రీస్తూ దేవుని కుమారుడని తెలియగానే వారు తమ అభిప్రాయమును ఆలోచనలను మార్చుకున్నారు. 1968 నుం డి వారు క్రమంగా చర్చికి వెళ్ళడంను కూడ వదిలి పెట్టారు. అమెరికా, మెక్సీకో, కెనడాలో పర్యటించిన తరువాత ఆఫ్రికాలోని వివిధ







విశ్వవిద్యాలయాలలో అధ్యాయణం చేయడం కోసం ఒక సంవత్సరము మొత్తము సెలువుతీసుకొని వెళ్ళారు. అలా వారు యూరప్ పర్యటణలు చేశారు. మనస్సులో మేథస్సులో తలెత్తే ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు రాబటడ్డం కోసం ఎన్నో రకాలుగా ప్రయత్నాలు చేశారు.

ఆ తరువాత వారు వాషింగ్ టన్ డీసి కి తిరిగి వచ్చిన తరువాత వారికి ఇస్లాం ధర్మమును గూర్చిన పరిచయం ఏర్పడింది. దైవికముగా వారు మన మిత్రులలో ఒకరి కుమారుడితో విమానశ్రయంలో కలుసుకున్నారు. వారు కూడ కొంత కాలం క్రితమే అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఆ కాలంలో అక్కడ మీర్ మహ్‌మూద్ అహ్మద్ నాసిర్ గారు ఉండేవారు. వీరు మీర్ మహ్‌మూద్ అహ్మద్ నాసిర్ గారిని కలుసుకోవడం కోసం ముబష్షిర్ గారితో పాటు విమానశ్రయంలో ఎదురు చూడసాగిరి. ఆ సమయంలో వీరి పరిచయం వారితో కూడ ఏర్పడింది. అలా వారు నెమ్మదిగా నెమ్మదిగా ఇస్లాంను గూర్చి తెలుసుకోవడమే గాకా చివరికి వారు ఏ సిద్ధాంతమును గూర్చి అన్వేషించ సాగిరో ఆ సిద్ధాంతం వారికి ఇస్లాంలో లభించినది. అలా వారు 1979 సం॥లో వీరొక స్వప్నములో పవిత్ర ఖుర్ఆన్ ఒక ప్రతిని, షహాదత్ కలిమాను చూచిరి. ఆ తరువాత వీరికి ఇస్లాం అహ్మదియ్యత్‌యే సరైన ధర్మమని అర్థమైనది. ఫలితముగా వారు బైఅత్ చేశారు. బైఅత్ చేసిన తరువాత వారు వివిద శాఖల పరంగా అనేక విధాలుగా జమాఅత్‌కు సేవలందించారు. లజ్నా ఇమాఅల్లాహ్ వార్షిక సమావేశాలలో పాల్గొనడమే కాకుండా ఆయా సమావేశాలలో పాల్గొని గొప్ప ప్రతిభను చాటినారు. 1986లో వీరు వాషింగ్‌టన్ డీసిలో స్థానిక సదర్ లజ్నాగా ఎన్నుకోబడి 5 సంవత్సరాల వరకు వారు సేవలందించిరి. ఆ సమయంలోనే వీరు జాతీయ నాయబ్ సదర్ లజ్నా ఇమాఅల్లాహ్‌గా కూడ సేవలందించిరి. ఇవియే గాకా అనేక శాఖలలో వీరు సేవలందించే భాగ్యమును పొందిరి. 1995లో వీరికి హజ్ చేయు భాగ్యము కూడ లభించినది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహు తాలా ఆదేశానుసారం మరియు వారి మార్గదర్శకంలో 5 సంపుటిలు గల పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఆంగ్లేయ అనువాదాలకు సూచికలను తయారు చేయు బృందములో వీరు కూడ ఉన్నారు. అందుకు వీరు 118 పుటల సూచికను తయారు చేశారు. ఆ సూచికను తయారు చేయుటలో వీరిది చాలా ప్రధానమైన పాత్ర. లజ్నా మరియు వివిధ రకాల సంచికలు, పత్రికలలో వీరు అనేక అశాలపై వ్యాసాలు వ్రాసారు. 1997 మరియు 1998లో పిల్లల కోసం ప్రతి ఆదివారం తరగతులను తీసుకోవడం కోసం ప్రయత్నించారు. నాసిరాతుల్ అహ్మదియ్య కొరకు అహ్మదియ్య సమ్మర్ క్యాంప్‌కోసం కౌన్సిలర్‌గా వ్యవహరించవారు. ఎన్నో సంవత్సరాల వరకు వీరు జాతీయ స్థాయి మానవ హక్కుల సంఘంలో కూడ సేవలందించారు. దీని ద్వారా వీరు ఎంతో చాకచక్యముగా పాకిస్తాన్‌లో అహ్మదీయులు ఎదుర్కొంటున్న దాడులు, దౌర్జన్యాలను గూర్చి గళం విప్పడం జరిగింది. ఆ తరువాత ఒక చిన్న మరియు సంక్షిప్త డ్యాకుమెంట్రిని తయారు చేయడం జరిగింది.

అక్కడి ముబల్లిఘ్ గారు శంషాద్ గారు ఈ విధముగా వ్రాసారు. ఇన్ని విధాలుగా సేవలందించినప్పటికి వారు మాత్రం జమాఅత్ సందేశంను ఇతరులకు అందించడమే తమ ప్రథమ కర్తవ్యముగా భావించేవారు. అన్ని పనులపై వారు తమ ప్రచార కార్యక్రమముకే ప్రాధాన్యత నిచ్చేవారు. ఎన్నో సంవత్సరాల వరకు వారు లజ్నాకు చెందిన జాతీయ ప్రచార సెక్రటరిగా సేవలందించారు. రేడియో మరియు టెలివిజన్‌లలో కూడ ప్రచారం చేసేవారు. విశ్వావిద్యాలయాలు మరియు చర్చీలలో వీరు బాగా ప్రచారం చేసేవారు. ఎన్నో విజయవంతమైన కార్యక్రమాలు చేపట్టారు. జమాఅత్ లెటరేచర్‌ను కూడ అనేక అంశాల వారిగా పంచిపెట్టుటకు కూడ వీరు ఒక దిట్టమైన ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు.

ఇది శంషాద్ గారి నివేదిక కాదు. ఇతరులు వ్రాసి పంపిన నివేదిక నుండి ఈ విషయాలను సేకరించడమైంది. శంషాద్ గారు వ్రాసి పంపిన నివేధిక ఈ విధముగా గలదు. సిస్టర్ షకూర్ నూరియా గారు ముసుగు దరించుటలో చాలా పద్ధతిని పాటించేవారు. ఎల్లప్పుడు పాకిస్తాన్ శైలికి చెందిన బుర్ఖాను ధరించేవారు. వారి బుర్ఖా వారి ఏ పనికి ఆటంకంగా నిలిచేది కాదు. జమాఅత్ పనుల దృష్ట్యా వారు కొన్ని సందర్భములలో అధికారులతో, కాంగ్రేస్ నాయకులతో కూడ వారు భేటి అయ్యేవారు. అక్కడికి కూడ వారు బుర్ఖా ధరించియే వెళ్ళేవారు. వారి పనులన్నింటిని ఎంతో చాక చక్యముగా పూర్తి చేసుకొని వచ్చేవారు. ప్రచార కార్యక్రమాలలో ముభల్లిఘ్‌లకు పూర్తి స్థాయిలో సహకరించేవారు. శంషాద్ గారు వ ర ఇట్లనిరి. నేను మొదటి సారిగా ఇక్కడికి వచ్చినప్పుడు వారు నాకు అమెరికాకు చెందిన అనేక విషయాలు తెల్పుచూ ఇక్కడి ప్రచార కార్యక్రమాలలో చాలా వరకు సహకరించిరి. మరల వారిట్లు వ్రాసిరి. వారికి ఖిలాఫత్ పట్ల అమిత గౌరవము, గాఢమైన సంబంధముండెను. నేను 2018లో అమెరికా పర్యటనకు వెళ్ళినప్పుడు వారు అనారోగ్యముతో ఉన్నప్పటికి, వీల్ చేయిర్‌లో కూర్చొని బాధను భరిస్తూ నన్ను కలుసుకొనుటకు వచ్చిరి. జుమా ప్రసంగాలను క్రమం తప్పకుండా వినేవారు. ప్రారంభంలో ఎం.టి.ఏ లేని సమయంలో క్యాసెట్ ద్వారా జుమా ప్రసంగం అందినప్పుడు వారు ఆ ప్రసంగంను ఆంగ్లంలోకి అనువాదించుటలో చాలా సహకరించేవారు. జమాఅత్ నమాజ్‌నకు బద్ధులై వుండిరి. మరల వారిట్లు వ్రాసిరి. నేను ఎక్కువ సమయం వారిని మస్జిద్‌లోనే చూశాను. క్రమం తప్పకుండా సామూహిక నమాజ్‌లో పాల్గొనుటకు ఎల్లప్పుడు ప్రయత్నించేవారు.

అల్లాహ్ తఆలా వారిని క్షమించి, కరుణించి, వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! ఈ విధమైన సేవా దృక్పథము కలిగిన, వినయము, విధేయతలో లీనమైన వారిని అల్లాహ్ తఆలా జమాఅత్‌నకు నొసంగుచుండుగాక!.

విశ్వాసుని దివ్యదృష్టి నుండి దూర ముండవలెను. ఎందుకనగా మీ దృష్టి అసహజమైనది. వారి దృష్టి సహజసిద్ద మైనది. మీవి కేవలం మాటలు, వారివి ఆచరణలు. వారి ఉదా॥ ఒక గడియారం నడుస్తున్నట్లుగా ఉండును. దాని భాగాలు దానిని నడిపిస్తు న్నాయి. వర్షాకాలంలో మీరు 3 గంటల సమయాన్ని 7 గంటల సమయమని కూడ చెప్పవచ్చును. కాని సమయంను సూచించడం కోసమే తయారు చేయ బడిన గడియారం మాత్రం ఖచ్చితమైన సమయాన్ని తెల్పుతుంది. ఎలాంటి పొరపాటు చేయదు. కావున మీరు వారితో జగడమాడినచో అవమానం పొందడం కన్న మరేమి సాధించగలరు?. అదే విధముగా విశ్వాసులు కూడ ప్రపంచంలో వివిధ పేర్లతో పిలువబడుచున్న దైవ సామిప్యపు స్థాయిని కల్గియున్నటు వంటి వారితో జగడమాడటం, ఎదురించడం వంటివి చేయరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కావున విశ్వాసునికి ఎదురు పడినప్పుడు అతని నుండి తప్పుకొనుటకు ప్రయత్నించుము. ఆపై కు అనుగుణముగా ఉండుము. అంతేగాని మీరు అసత్యులుగా గుర్తించబడి మీ తప్పిదానికి శిక్షను అనుభవించు వరకు తెచ్చుకొనకుము. ఎందుకనగా విశ్వాసుడు దేవుని అనుగ్రహమైన తేజస్సుతో చూచును. కాని మీకు ఆ తేజస్సు ఇంకా అనుగ్రహింపబడలేదు. అందుకే మీరు తప్పు దారులను అనుసరించ వచ్చును. కాని విశ్వాసుడు ఎల్లప్పుడు సన్మార్గములోనే నడుచును. అంధాకారంలో నడుచు వ్యక్తి దీపపు వెలుగులో నడుచు వ్యక్తితో పోటి పడగలడా?. ఎన్నడు పోటి పడలేదు.

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta,
Hyderabad, (Telangana)

# జుమా ప్రసంగము

గత ఖుత్బాలో ఉత్బా బిన్ ఘజ్వాన్(రజి) ప్రస్తావన జరుగుచుండెను. వారిని గూర్చిన కథనాలు పూర్తి గాకుండెను. కావున వారి గురించి ఉన్నటు వంటి మిగిలిన మరి కొన్ని విషయములు ఇప్పుడు ప్రస్తావించెదను.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మేనత్త కుమారుడైన హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ నాయకత్వములో హిజ్రి 2వ సం॥లో ఒక సైన్యమును నఖ్ల ప్రాంతమునకు పంపిరి. హజ్రత్ ఉత్బ కూడ ఈ సైన్యములో పాల్గొనిరి. ఈ యుద్ధమును గూర్చి గతంలో కొంత మేరకు ప్రస్తావించడం జరిగింది.

ఇస్లాం కోసం ప్రాణాలను కూడ లెక్కచేయని ఆ త్యాగమూర్తుల జీవిత ఘట్టాలు ఒక్కొక్క క్షణం ఎంతో ధైర్యవంతమైనవని, ఎంతో విధేయత భరితమైనవని సాక్షమిస్తున్నాయి. వీరిలో ఒకరు బయిరే మవూనలో అవిశ్వాసులతో పోరాడుతూ తమ ప్రాణాలను కూడ పోగొట్టుకున్నారు. మరొకరు ఎన్నో భయంకరమైన యుద్ధాలలో పాల్గొని ఎన్నో సాహసోపేతమైన సేవలు అందించి చివరికి ఇరాక్‌ను జయించడం జరిగింది. అలాంటి వారిని గూర్చి ఇలాంటి అనుమానాలను వ్యక్త పర్చడం అది కూడ కేవలం తన ఆలోచనలను అనుసరించు వ్రాయడం మార్గోలేస్‌కే చెందింది.

హజ్రత్ ఉత్బను హజ్రత్ ఉమర్ ఎనిమిది వందల సైనికులతో పంపిరి. అనంతరం మరి కొంత సైన్యమును కూడ పంపిరి. హజ్రత్ ఉత్బ ఉబ్ల ప్రాంతమును జయించిన తర్వాత అక్కడ బస్ర నగర సరిహద్దులు నిర్ణయించిరి. బస్రను ఒక నగరముగా ఏర్పాటు చేసి, దానిని జనావాసముగా మార్చిన మొదటి వ్యక్తి వీరే. హజ్రత్ ఉత్బ బిన్ ఘజ్వాన్‌ను హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ బస్రకు గవర్నరుగా నియమించినప్పుడు వారు ఖరీబా ప్రాంతముతో నివాస ముండిరి.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ (రజి). హజ్రత్ సాఅద్ బిన్ ఉబాదహ్ (రజి) అన్సార్ తెగకు చెందిన ఖజ్‌రుజ్ శాఖలోని బనూ సఅద వంశానికి చెందినవారు. వారి తండ్రి గారి పేరు ఉబాదహ్ బిన్ దులైం, మరియు తల్లి పేరు అమ్రా. వీరు మసూద్ బిన్ ఖైస్ గారి మూడవ కుమార్తె. వీరి తల్లిగారికి కూడ నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేయు భాగ్యము లభించినది. హజ్రత్ సాఅద్ బిన్ ఉబాదహ్ (రజి) మరియు హజ్రత్ సాఅద్ బిన్ జైద్ అష్అలి గారి పిన్నమ్మ కుమారుడు. హజ్రత్ సాఅద్ బిన్ జైద్ బద్రి అనుచరులలో ఒకరు.

మూర్ఖత్వ కాలములో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్‌కు అరబ్బీ చదవడం, వ్రాయడం వచ్చేది. వాస్తవానికి అప్పుడు వ్రాయడం చాలా తక్కువ మందికి వచ్చేది. వారు ఈత, బాణము నడుపుటలో కూడ నైపుణ్యము కలిగి వుండిరి. ఈ విషయములలో నిష్ణాతులైన వారిని సంపూర్ణులని భావించేవారు. మూర్ఖత్వపు కాలంలో హజ్రత్ సాఅద్ బిన్ ఉబాదహ్ (రజి) మరియు వారి కంటే పూర్వము వారి తల్లి దండ్రులు తమ కోటలో ఎవరికైన మాంసం, క్రొవ్వు కావాలని అనుకున్నచో వారు దులైమ్ బిన్ హారిస్ కోటలోకి రావచ్చునని ప్రకటణలు చేసేవారు.

సాద్ బిన్ ఉబాదహ్ గురించి ఇంకా కొన్ని విషయములు గలవు. వాటిని వచ్చే ఖుత్బాలో ప్రస్తావింతును. ఇన్‌షాఅల్లాహ్.

సయ్యిద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 20 డిసంబర్ 2019 ( 20 ఫతహ్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

గత ఖుత్బాలో ఉత్బా బిన్ ఘజ్వాన్(రజి) ప్రస్తావన జరుగుచుండెను. వారిని గూర్చిన కథనాలు పూర్తి గాకుండెను. కావున వారి గురించి ఉన్నటు వంటి మిగిలిన మరి కొన్ని విషయములు ఇప్పుడు ప్రస్తావించెదను.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మేనత్త కుమారుడైన హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ నాయకత్వములో హిజ్రి 2వ సం॥లో ఒక సైన్యమును నఖ్ల ప్రాంతమునకు పంపిరి. హజ్రత్ ఉత్బ కూడ ఈ సైన్యములో పాల్గొనిరి. ఈ యుద్ధమును గూర్చి గతంలో కొంత మేరకు ప్రస్తావించడం జరిగింది. కాని ఇప్పుడు కూడ ఇక్కడ సంక్షిప్తముగా ప్రస్తావించెదను. సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారిట్లు తెల్పిరి:

ఖురైషీల కదలికలు నిర్ణత సమయములో సరిగ్గా తెలుసుకొనుటకు, తద్వారా అన్ని రకాల ఆకస్మిక దాడుల నుండి మదీనాను రక్షించవచ్చునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంకల్పించిరి. ఈ ఉద్దేశముతో వివిధ తెగలకు చెందిన ఖురైష్ ముహాజిర్లలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎనిమిది మందితో కూడిన ఒక బృందమును సిద్ధము చేసిరి. ఖురైషీల రహస్య సంకల్పములను సునాయసంగా తెలుసుకొనుటకు ఖురైషీల విభిన్న తెగలకు చెందిన వ్యక్తులను ఇందులో ఉద్ధేశ పూర్వకంగా చేర్చిరి. ఈ బృందానికి తమ మేనత్త కుమారుడు ఆబ్దుల్లాహ్ బిన్ జహష్‌ను సైన్యాధికారిగా నియమించిరి. బయలు దేరే సమయమున వారిని ఎందుకు, ఎక్కడికి పంపుచున్నారో వారికి తెలుపలేదు. బయలు దేరేటప్పుడు వారికి మూసి వేసిన ఒక ఉత్తరము అందించి, ఈ ఉత్తరములో మీ కొరకు కొన్ని సూచనలున్నవని తెలిపిరి. మదీనా నుండి రెండు రోజుల ప్రయాణము చేసిన తర్వాత ఈ ఉత్తరమును తెరిచి, ఇందులో వున్నటువంటి సూచనలను పాటించుమని వారు సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిరి.

కావున రెండు రోజుల ప్రయాణము చేసిన తర్వాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరమును అబ్దుల్లాహ్ తెరిచి చూచిరి. అందులో మక్కా – తాయిఫ్ మధ్య నున్న నఖ్ల ప్రాంతానికి వెళ్ళి అక్కడ వున్నటువంటి ఖురైషీల కదలికలు తెలుసుకొని మాకు సమాచారమందించుమని అందులో వ్రాసి వుండెను. హుజూర్ (స) ఆ ఉత్తరము క్రింద ఒక చిన్న సూచనను కూడ వ్రాసిరి. అదేమనగా, ఈ ప్రయాణంను గూర్చిన తెలిసిన తరువాత మీలో ఎవరైన అందుకు సిద్దముగా లేకుండా తిరిగి రావాలని కోరుకున్నచో అతనికి మదీనా వచ్చుటకు అనుమతి గలదని కలదు. అనగా మీరు ఉత్తరమును తెరిచి చదివినప్పుడు, ఈ ఉద్దేశం కొరకు పంపబడిన వారిలో, ఆ బృంద సభ్యులలో ఎవరైన ఆ ఉద్దేశంలో పాల్గొనాలని భావించనిచో, ఎవరికైన ఏమైన అభ్యంతరములు ఉన్నచో వారు తిరిగి రావాలని భావించినచో వారికి ఎలాంటి అడ్డులేదు. నిశ్చింతంగా మదీనాకు తిరిగి వచ్చుటకు పూర్తి అనుమతి గలదు అని వ్రాసి యున్నది. అబ్దుల్లాహ్ ఈ మార్గదర్శకాలను తమ మిత్రులకు చదువి వినిపించిరి. అందుకు వారందరు ముక్త కంఠంతో మేము ఈ కార్యమునకు

సిద్ధముగా ఉన్నామని తెల్పిరి. ఆ తరువాత ఈ బృందము నఖ్ల వైపునకు బయలు దేరెను. మార్గమధ్యములో సాద్ బిన్ అబీ వఖ్ఖాస్, ఉత్బ బిన్ ఘజ్వాన్ ఒంటెలు తప్పి పోయెను. కావున వారు వాటిని అన్వేషిస్తు తమ మిత్రుల నుండి చాలా దూరము వెళ్ళిపోయిరి. వారిని ఎంత వెతికినా వారు తమ మిత్రులకు లభించలేదు. కావున బయలు దేరిన ఈ బృందములో ఇప్పుడు కేవలం ఆరుగురు సభ్యులు మాత్రమే మిగిలి పోయిరి.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు మార్గోలేస్‌ను గూర్చి తెల్పుచూ ఇట్లు వ్రాసిరి. అతడు ఈ బృందమును గూర్చి ఇట్లు వ్రాసిరి. సఅద్ బిన్ అబి వఖాస్ (రజి) మరియు ఉత్బా (రజి) లు కావాలనే తమ ఒంటెలను వదిలిపెట్టుకున్నారు. వాటిని వెతుకుతున్నామనే కారణంతో ఆ బృందము నుండి వెనుకే ఉండిపోయారు. కాని వారు (రజి) ఇలా వ్రాసిరి. ఇస్లాం కోసం ప్రాణాలను కూడ లెక్కచేయని ఆ త్యాగమూర్తుల జీవిత ఘట్టాలు ఒక్కొక్క క్షణం ఎంతో ధైర్యవంతమైనవని, ఎంతో విధేయత భరితమైనవని సాక్షమిస్తున్నాయి. వీరిలో ఒకరు బయిరే మవూనలో అవిశ్వాసులతో పోరాడుతూ తమ ప్రాణాలను కూడ పోగొట్టుకున్నారు. మరొకరు ఎన్నో భయంకరమైన యుద్ధాలలో పాల్గొని ఎన్నో సాహొసోపేతమైన సేవలు అందించి చివరికి ఇరాక్‌ను జయించడం జరిగింది. అలాంటి వారిని గూర్చి ఇలాంటి అనుమానాలను వ్యక్త పర్చడం అది కూడ కేవలం తన ఆలోచనలను అనుసరించు వ్రాయడం మార్గోలేస్‌కే చెందింది. అన్నింటికన్న ఆశ్చర్యకరమైన విషయమేమనగా, మరోవైపు మార్గోలేస్ తన పుస్తకములో నేను ఈ పుస్తకాన్ని అన్ని రకాల విద్వేశపు ఆలోనల నుండి దూరముగా ఉంటూ వ్రాసానని వాగ్దానం చేసెను.

మొత్తానికి ఇది వారి రచన విధానం. ఇస్లాం మరియు ముసల్మానుల గురించి ఆరోపణలు చేయు అవకాశం ఎక్కడ వారికి లభించినను వారు ఆ అవకాశమును వదిలిపెట్టరు. కావున నేను ఇప్పుడు ఆ ఘట్టానికి చెందిన వాస్తవికత వైపు వస్తున్నాను.

ఇది ముస్లిములకు చెందిన చిన్న బృందము. ఇది నఖ్లకు చేరుకొని, తమ పనిలో నిమగ్నమయ్యెను. అనగా సమాచారమును సేకరించి సమాచారమును చేరవేయు పనిలో నిమగ్నమై యుండిరి. ముసల్మానులకు వ్యతిరేకముగా వారు ఏమైన కుట్రలు పన్నుతున్నారా? లేదా? అనే విషయాలను తెలుసుకొనుటలో నిమగ్నమైపోయారు. వారిలో కొందరు తమను ఉమ్రాహ్‌కు వచ్చిన వారని బాటసారులు భావించుటకు, తమ గురించి ఎలాంటి సందేహము కలుగకూడదనే ఉద్దేశముతో వీరు తమ తల వెంట్రుకలు కూడ కత్తిరించుకొనిరి. కాని ఒక రోజు అకస్మాత్తుగా అక్కడికి ఖురైషీల ఒక చిన్న బృందము కూడ చేరుకొనెను. ఆ బృందము తాయిఫ్ నుండి మక్కా వెళ్ళుచుండెను. ఇరు వర్గములు తారసపడెను. ఇప్పుడు ఏమి చేయవలెనని ముస్లిములు పరస్పరం అభిప్రాయము కోరిరి. ఎందుకనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని రహస్యముగా సమాచారము సేకరించుటకు పంపిరి. యుద్ధము చేయుటకు కాదు. కాని ఇప్పుడు ఇరు వర్గములు ఎదురు పడ్డందుకు, ఖురైషీల బృందము వీరిని చూచినందుకు రహస్యము దాగే అవకాశము లేకుండెను. నిషేధాజ్ఞలు గల చివరి నెల రజబ్‌లోని ఇంకొన్ని రోజులు మిగిలి వున్నవని కూడ ముస్లిములకు అనుమానముండెను. ఎందుకనగా అరబ్ ప్రాచీన ఆచారము ప్రకారము ఇందులో యుద్ధము నిషేధము. మరి కొందరు ఈ బృందమును జమాదిఉల్ స్సానీలో పంపించారని పేర్కొనడం జరిగింది. కావున కొందరు రజబ్ మాసం పూర్తి అయినదని భావించుచుండగా, మరి కొందరు రజబ్ మాసం పూర్తి కాలేదని, కొందరు జమాదిఉల్ మాసం ముగిసిపోయిందని, మరి కొందరు ఇంకా రజబ్ మాసం రాలేదని భావించుచుండిరి. మొత్తానికి వారికి ఒకవేళ మనము నేడు వీరిపై దాడి చేయనిచో రేపు వీరు నిషేధము గల ప్రాంతములో తప్పక ప్రవేశిస్తారనే ఆలోచన కూడ వస్తుండెను. ఎందుకనగా నఖ్ల అనే ప్రాంతము నిషేధ ప్రాంత సరిహద్దులో గలదు. ఇవన్ని విషయములను ఆలోచించి చివరికి బృందముపై దాడి చేసి బంధించలాలి లేదా చంపి వేయాలనే నిర్ణయానికి ముస్లిములు వచ్చిరి. కావున వారు దాడి చేసిరి. ఫలితముగా అవిశ్వాసులలోని ఒక వ్యక్తి మృతి చెందగా, ఇద్దరు బంధించబడిరి. కాని నాలుగవ వ్యక్తి పారిపోయ్యెను. ముస్లిములు అతనిని పట్టుకోలేక పోయిరి. ఈ విధంగా వారి ప్రణాళిక సఫలము కాకుండా మిగిలి పోయెను. అనంతరం ముస్లిములు ఆ బృందం వస్తువులను వశపరచుకొనిరి. ఖురైషీల ఒక వ్యక్తి తప్పించుకొని పోయినందున ఈ యుద్ధము గురించి తప్పక మక్కాకు సమాచారము తెలుసుననే నమ్మకమున్నందున అబ్దుల్లాహ్ బిన్ జహష్, వారి సహచరులు శత్రువుల యుద్ధ సమాగ్రి తీసుకొని వేగంగా మదీనాకు తిరిగి వచ్చిరి.

ఈ సందర్భమును గూర్చి మార్గోలేస్ ఇలా వ్రాసెను. వాస్తవానికి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) కావాలనే మక్కా వైపు ఈ బృందాన్ని పంపడం జరిగింది. ఎందుకనగా మక్కా వారు అజ్ఞానంలో ఉంటారు. కావున మక్కావారి వ్యాపార బృందంపై సునాయసనంగా దాడి చేయవచ్చునని భావించిరి. కాని ఇంత చిన్న బృందాన్ని ఖురైష్‌ల పెద్ద పెద్ద వ్యాపార బృందాలపై దాడి చేయుటకు పంపుతారను కోవడం ఏ వివేకవంతుడు సబబుగా భావించడు. ప్రత్యేకించి ఖురైష్‌ల కేంద్రానికి సమీపంలో ఉన్నటు వంటి ప్రాంతానికి పంపించడం. కావున చరిత్ర చెప్పిన నిజమేమనగా, ఈ బృందాన్ని కేవలం ఖురైష్‌ల కదలికలను గూర్చి తెలుసుకోవడం కోసమే పంపినారు. కాని ఈ బృంద సభ్యులు ఒక వ్యాపార బృందంపై దాడి చేశారనే విషయాన్ని తెలుసుకున్నప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా అయిష్టతను వ్యక్తపర్చిరి. సన్నిదికి చేరుకొని జరిగిన దంతయు వినిపించిరి. జరిగిన సంఘటన తెలుసుకున్న తరువాత కూడ హుజూర్ (స) అయిష్టతను వ్యక్త పర్చిరి. ఆపై వారు (స) ఇట్లనిరి. నిషేధిత నెలలో యుద్ధము చేయుటకు నేను మీకు అనుమతివ్వలేదు. వారు శత్రువుల యుద్ధ సమాగ్రి తీసుకొనుటకు సైతం నిరాకరించిరి. కావున అబ్దుల్లాహ్, వారి సహచరులు తీవ్రంగా బాధ పడిరి. అల్లాహ్, అతని ప్రవక్త అసంతృప్తి వలన మేము నాశనమైపోయామని వారు భావించిరి. అనుచరులు కూడ వారిని నిందించిరి.

మరో వైపు నిషేధిత నెల పవిత్రతకు భంగము కలిగించారని ఖురైషీలు కూడ అల్లరి చేసిరి. మరణించిన ఒక వ్యక్తి అనగా అమర్ బనిల్ హజ్రమీ ఒక ధనవంతుడు. ఉత్బ బిన్ రబీల నాయకుని మిత్ర పక్షము. కావున ఈ సంఘటన వలన ఖురైషీలు తీవ్ర ఆగ్రహానికి లోనైరి. కావున గతము కంటే ఎక్కువ ఉత్తేజముతో మదీనాపై దాడి చేయుటకు సన్నాహాలు మొదలు పెట్టిరి. సారాంశమేమనగా ఈ సంఘటన వలన ముస్లిములు, అవిశ్వాసుల మధ్య చాలా అపోహాలు ఏర్పడినవి. తుదకు పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ సూక్తి అవతరించినందున ముస్లిములకు కొంత ఊరట, సంతృప్తి కలిగినది.

يَسْئَلُوْنَكَ عَنِ الشَّهْرِ الْحَرَامِ قِتَالٍ فِيْهِ ۭ قُلْ قِتَالٌ فِيْهِ كَبِيْرٌ ۭ وَصَدٌّ عَنْ سَبِيْلِ اللّٰهِ وَكُفْرٌۢ بِهٖ وَالْمَسْجِدِ الْحَرَامِ ۤ
وَاِخْرَاجُ اَھْلِهٖ مِنْهُ اَكْبَرُ عِنْدَ اللّٰهِ ۚ وَالْفِتْنَةُ اَكْبَرُ مِنَ الْقَتْلِ ۭ وَلَا يَزَالُوْنَ يُقَاتِلُوْنَكُمْ حَتّٰى يَرُدُّوْكُمْ عَنْ دِيْنِكُمْ اِنِ اسْتَطَاعُوْا

(అల్ బఖరహ్:218) అనగా పవిత్ర మాసము నందు యుద్ధమును గూర్చి నిన్ను వారడుగుదురు. వారితో నీవు ఇట్లనుము. దానిలో యుద్ధము చేయుట మహా పాపము. కాని అల్లాహ్ మార్గము నుండి ఆపుట, అతనిని నిరాకరించుట, పవిత్ర మస్‌జిద్ నుండి ఆపుట, అర్హత గల వారిని అచటి నుండి వెడల గొట్టుట అల్లాహ్ దృష్టిలో దీని కంటే మహా పాపము. పీడనము హననము కంటే నిక్రుష్టము. వారికి శక్తి వున్నచో మీరు మీ ధర్మము నుండి వెనుదిరుగు నంత వరకు వారు యుద్ధమును ఆపరు.

మొత్తానికి చరిత్ర చెప్పిన నిజమేమనగా, ఇస్లాంకు వ్యతిరేకముగా ఖురైష్ నాయకులు రక్తపాతం సృష్టించు కార్యకలాపాలకు ఏర్పాటు చేసుకొను చుండిరి. నిషేదిత మాసంలో కూడ అన్ని రకాలుగా సంసిద్ధులవుచుండిరి. నిషేదిత మాసాలను ఆధారము చేసుకొని వారు యుద్ధానికి కావాలసిన అన్ని ప్రయత్నాలను సాధారణ మాసాల కంటే ఎక్కువ వేగంగా చేసుకునేవారు. ఆపై ఎంతో నిస్సిగ్గుగా తమ మనస్సు అసత్య సంతృప్తిని కల్గించుకుంటూ నిషేదిత మాసాల రోజులను హెచ్చిస్తూ, తగ్గిస్తూండేవారు. ఈ క్రమాన్నే వారు నసీఅ పేరుతో పిలుచుకునేవారు. ఆ తరువాత కాలంలో వారు అన్ని రకాల హద్దులను మించిపోవడం జరిగింది. హుదేబియా ఒప్పందపు కాలంలో అన్ని రకాల ఒప్పందాలు జరిగి అంగీకారములు తెల్పుకున్నప్పటికి మక్కాకు చెందిన

అవిశ్వాసులు మరియు వారి అవిశ్వాస మిత్రులు కలసి ముసల్మానులకు మిత్రపక్షకులైన వారిపై యుద్ధంను ప్రకటించి ఖడ్గముతో రక్తాలను ప్రవహింప జేసిరి. అంతేగాకా వారికి సహకరించుటకు ముసల్మానులు అక్కడి చేరుకున్న సమయంలో వారు నిషేదిత మాసం లేదా నిషేదిత ప్రాంతము అని చూడకుండా ముసల్మానులను కూడ హతమార్చిరి. కావున అల్లాహ్ తఆలా వెలువడించిన ఈ సమాధానము వలన అనగా పవిత్ర సూక్తి అవతరణ వలన ముస్లిములకు ఊరట కలుగడమే కాకుండా ఖురైషీలు కూడ చల్లబడి పోయిరి. ఇంతలోనే బందీలను విడిపించుకొనుటకు వారి మనుషులు మదీనా వచ్చిరి. కాని సాద్ బిన్ అబీ వఖ్ఖాస్, ఉత్బ బిన్ ఘజ్వాన్ తిరిగి రానందున బందీలను విడిచి పెట్టుటకు వారు సల్లల్లాహు అలైహి వసల్లం నిరాకరించిరి. ఎందుకనగా వారు ఖురైషీలకు చిక్కినిచో ఖురైషీలు వారిని ప్రాణాలతో విడిచి పెట్టే అవకాశము లేకుండెను. కావున వారిట్లనిరి. నా ప్రజలు మదీనాకు సురక్షితంగా చేరుకున్న తర్వాత మీ ప్రజలను విడిచి పెడ్తాను. కనుక వారిద్దరు తిరిగి వచ్చిన తర్వాత వారు పరిహారము తీసుకొని ఇద్దరు బందీలను విడిచిపెట్టిరి. కాని ఆ ఇద్దరు ఖైదీలలోని ఒక వ్యక్తి మదీనాలో వుండగానే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సద్గుణములు, ఇస్లాం సత్యము వలన తీవ్రంగా ప్రభావితమైనందున అతడు స్వాతంత్రము పొందగానే తిరిగి పోవుటకు నిరాకరించెను. అతడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తమున ఇస్లాం స్వీకరించి వారి సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో చేరెను. అతడు చివరికి బీరె మవూన సంఘటనలో అమరుడయ్యెను.( సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 330-334).

కావున మర్గోలేస్ ఆరోపణలకు సమాధానంగా ఆ వ్యక్తి ఇస్లాంను స్వీకరించడం, ఇస్లాం కొరకు తాగ్యాలు చేయడం వంటి వాటిని ఎవరు కూడ పట్టించుకోకుండా ఉండలేరు.

హజ్రత్ ఉత్బ బిన్ ఘజ్వాన్ బదర్, తర్వాత అన్ని యుద్ధములలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొను అనుగ్రహము పొందిరి.( ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 559)

హజ్రత్ ఉత్బా బిన్ ఘజ్వాన్ (రజి) స్వతంత్ర సేవకులు ఖబ్బాబ్ మరియు సఅద్ లకు కూడ బదర్ యుద్ధములో పాల్గొను భాగ్యము లభించినది. (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 2, పుట 439, .... దారుల్ జీల్ బెహ్రూత్ 1992).( అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 2, పుట 612, ... దారుల్ జీల్ బెహ్రూత్ 1992)

హజ్రత్ ఉత్బ బిన్ ఘజ్వాన్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిపుణులైన విల్లుకారులలో ఒకరు. ( అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 72, ... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

పారసీకులైన ఉబ్ల ప్రాంత ప్రజలతో యుద్ధము చేయుటకు హజ్రత్ ఉత్బను హజ్రత్ ఉమర్ బస్ర ప్రాంతమునకు పంపిరి. వారిని పంపుతూ హజ్రత్ ఉమర్ (రజి) ఇలా ఉపదేశించిరి. మీరు మీ మిత్రులు అరబ్ రాజ్యాధికారపు అంచుల వరకు అరబేతర రాజ్యాల ప్రారంభము వరకు చేరుకొమ్ము. కావున మీరు అల్లాహ్ శుభములతో, లాభములతో అక్కడికి చేరుకొనుము. మీకు సాధ్యమైనంత వరకు అల్లాహ్‌కు భయపడుము. అంతేగాకా మీరు అతి కఠినమైన శత్రువులతో పోరాడుటకు వెళ్ళుచున్నారనే విషయాన్ని కూడ గుర్తుంచుకొనుము. మరల హజ్రత్ ఉమర్ (రజి) ఇట్లనిరి. వారికి వ్యతిరేకముగా అల్లాహ్ తాలా మీకు సహాయమును అందించును. హజ్రత్ ఉమర్ (రజి) మరల ఇట్లనిరి. నేను హజ్రత్ అలా బిన్ హజర్‌మీకు అరఫజ బిన్ హర్సమా ద్వారా మీకు సహాయమును అందించమని లేఖ వ్రాసాను. ఎందుకనగా శత్రువుల ఎత్తుగడలను చిత్తుచేయు సామార్థ్యం, యుద్ధ నైపుణ్యం వారికి చాలా గలదు. మరల హజ్రత్ ఉమర్ (రజి) ఇట్లనిరి. వారితో మీరు సలహాలు తీసుకొనండి. ప్రజలను అల్లాహ్ వైపు ఆహ్వానించండి. మీ సందేశమును స్వీకరించిన వారిని ముస్లింలుగా భావించుము. ఎవరైతే మీ సందేశాన్ని తిరస్కరించునో వారిపై జుట్టుపన్ను విధించుము. అది కూడ వారు సంతోషముగా, సునాయసంగా చెల్లించునట్లు ఉండాలి. ఈ పన్నును కూడ అంగీకరించని వారితో యుద్ధం చేయుము. అనగా వారు వారి ధర్మాను సారంగా అక్కడ ఉండాలని లేనివారు, పన్నులు చెల్లించుటకు సుముఖముగా లేనివారు. ఇస్లాంను స్వీకరించకుండా మీపై యుద్ధాలు చేయాలని చూచు వారిపై యుద్ధం చేయుటకు అనుమతి గలదు. అరబ్ ప్రజల వద్ద నుండి వెళ్ళుచున్నప్పుడు వారిని జీహాద్‌లో పాల్గొనమని ప్రోత్సహించండి. శత్రువులతో జాగ్రతగా వ్యవహరించుము. మీ సంరక్షకుడైన అల్లాహ్‌కు భయపడుము.

హజ్రత్ ఉత్బను హజ్రత్ ఉమర్ ఎనిమిది వందల సైనికులతో పంపిరి. అనంతరం మరి కొంత సైన్యమును కూడ పంపిరి. హజ్రత్ ఉత్బ ఉబ్ల ప్రాంతమును జయించిన తర్వాత అక్కడ బస్ర నగర సరిహద్దులు నిర్ణయించిరి. బస్రను ఒక నగరముగా ఏర్పాటు చేసి, దానిని జనావాసముగా మార్చిన మొదటి వ్యక్తి వీరే. హజ్రత్ ఉత్బ బిన్ ఘజ్వాన్‌ను హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ బస్రకు గవర్నరుగా నియమించినప్పుడు వారు ఖరీబా ప్రాంతముతో నివాస ముండిరి. ఖరీబా దేశంలో ఒక పురాన నగరం గలదు. ఆ నగరాన్ని ఫారసీలో వహషతా బాజ్ ఉర్దూ షహర్ అని పిలిచేవారు. అరబ్‌లు ఆ నగరానికి ఖరీబా అని నామకరణం చేశారు. ఈ ప్రాంతంలోనే జమల్ యుద్ధం జరిగింది. హజ్రత్ ఉత్బా (రజి) హజ్రత్ ఉమర్ (రజి) పేరున ఒక లేఖ వ్రాస్తూ చలి కాలములో ముస్లిములు నివాసముండుటకు, యుద్ధముల నుండి తిరిగి వచ్చేటప్పుడు విడిది చేయుటకు ఒక ప్రదేశమును కేటాయించవలసిన అవసరమున్నదని వ్రాసిరి. అందుకు కంచె, నీటి చెలిమకు సమీపమున ఉన్న ఒక ప్రదేశము కేటాయించమని హజ్రత్ ఉమర్ వ్రాసిరి. అనగా ఒకవేళ వారి కొరకు సౌకర్యవంతమైన ప్రదేశంను ఎంచుకోదలచినచో త్రాగుటకు మంచినీటి చెలిమ మరియు పశువులు మేయుటకు కంచెలు అందుబాటులో ఉండాలని సూచించిరి. అందుకు హజ్రత్ ఉత్బ(రజి) వారందరిని బస్రకు తీసుకెళ్ళి నివాసముంచిరి. ముసల్మానులు అక్కడ వెదురు కర్రతో ఇళ్ళను నిర్మించుకొనిరి. హజ్రత్ ఉత్బా (రజి) ఆ వెదురు కర్రలతోనే ఒక మస్జిద్‌ను నిర్మింపజేసిరి. ఇది హిజ్రి 14 వ సంవత్సరానికి చెందిన విషయం. అంతేగాకుండా హజ్రత్ ఉత్బా (రజి) అమీర్ కోసం కూడ మస్జిద్‌కు సమీపంలోనే ఒక ఇంటిని నిర్మింప జేసిరి. ముసల్మానులు యుద్ధాలకు వెళ్ళుచున్నప్పుడు ఆ వెదురు కర్రలను తీసి కట్టకట్టుకొని ప్రక్కన పెట్టేవారు. యుద్ధం నుండి తిరిగి వచ్చిన తరువాత మరల అదే విధముగా ఇళ్ళను నిర్మించుకునేవారు. ఆ తరువాత కాలంలో ముసల్మానులు అక్కడ శాశ్వతమైన గృహాలను నిర్మించుకున్నారు. హజ్రత్ ఉత్బా (రజి) మిహ్జన్ బిన్ అర్దహ్‌కూను బస్రాలో జామిఅ మస్జిద్‌ను నిర్మించాలని ఆదేశించిరి. ఫలితముగా వారు వెదురు కర్రలతో మస్జిద్‌ను నిర్మించిరి. ఆ తరువాత హజ్రత్ ఉత్బ హజ్ కొరకు బయలు దేరినప్పుడు మజాష బిన్ వసూద్‌ను తమ బదులు నియమించి, ఫరాత్ వెళ్ళవలెనని వారిని ఆదేశించిరి. హజ్రత్ ముఘీరహ్ బిన్ షాబను నమాజ్ కొరకు ఇమామత్ చేయాలని ఆదేశించిరి. హజ్రత్ ఉమర్ వద్దకు హజ్రత్ ఉత్బ చేరుకున్నప్పుడు వారు బస్ర గవర్నర్ పదవికి రాజీనామా ఇవ్వాలని ఆశించిరి. ఇకపై ఆబాధ్యతలు చేపట్టడం నాకు కష్టముగా ఉంది, కావున మరొకరిని గవర్నర్‌గా నియమించాలని కోరగా, హజ్రత్ ఉమర్ వారి రాజీనామాను అంగీకరించ లేదు. అందుకు ఓ అల్లాహ్ ఇక ముందు నన్ను ఆ నగరము వైపు పంపకని వారు దుఆ చేసిరి. కావున వారు తమ సవారీ నుండి పడిపోయినందున హిజ్రి 17వ సం॥లో వారు మృతి చెందిరి. వీరు మక్కా నుండి బస్రాకు వెళ్ళుచున్న సమయంలో మాఅదిన్ బని సులైమ్ అను ప్రాంతములో ఈ దుర్ఘటణ జరిగింది. మరొక కథనము ప్రకారం వీరు హిజ్రి 17వ సంవత్సరములో రబజ ప్రాంతములో మృతి చెందినట్లు గలదు. ఇలాగే మూడవ కథనము కూడ గలదు. ఇలా వారి మరణంను గూర్చి అనేక కథనాలు గలవు. హిజ్రి 17వ సంవత్సరములో 57 సంవత్సరముల వయస్సులో బస్రాలో హజ్రత్ ఉత్బ మృతి చెందిరి. వారికి కడుపులో జబ్బు ఉండెను. మరి కొందరు వారు హిజ్రి 15వ సంవత్సరములో మృతిచెందినట్లు గలదు. తర్వాత వారి బానిస సువైద్ హజ్రత్ ఉత్బ సమాగ్రి హజ్రత్ ఉమర్ వద్దకు తీసుకొచ్చిరి. హజ్రత్ ఉత్బ 57 సం॥ల వయసు పొందిరి. వారు పొడుగ్గా చాలా అందంగా వుండేవారు.(ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 559-560, ... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003) (కితాబ్ జమల్ మిన్ అన్సాబుల్ అష్రఫ్, సంపుటి 13, పుట 298, .. దారుల్ ఫికర్

బెహ్రూత్ 1996) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 73, ... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

ఖాలిద్ బిన్ ఉమైర్ అదవి ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ ఉత్బా బిన్ ఘజ్వాన్ మాకు ఉపదేశం చేసిరి. వారు అల్లాహ్‌ను స్తుతించిరి. పొగిడిరి. ఆ తరువాత వారిట్లనిరి. ప్రపంచం అంతమొందునని ప్రకటించుకున్నది. అది చాలా వేగంగా వెనుకకు పరుగిడుచున్నది. అనగా ప్రపంచము ఇప్పుడు ప్రళయం వైపు పరుగిడుచున్నది. ఒక వ్యక్తి త్రాగడానికి కావలసినంత నీరు తప్ప పాత్రలో మరేమి మిగలలేదు. మీరు ఇక్కడి నుండి ఒక తరగని గృహము వైపు వెళుచున్నారు. అనగా ఈ జీవితం తాత్కాలికం. కావున మీ వద్ద ఉన్నదాని కంటే ఉత్తమమైన దాని వైపు వెళ్ళుటకు సిద్ధము కండి. ఎందుకనగా మనకు తెలియజేయబడిన దేమనగా, ఒక రాయిని నరకపు ఒక అంచు నుండి విసిరివేసినచో అది 70 సంవత్సరాల వరకు ప్రయాణిస్తూనే ఉంటుంది. అయినా కూడ అది దాని పాతాళము వరకు చేరుకోదు. అల్లాహ్ ప్రమాణం! అట్టి నరకమును తప్పకుండా నింపబడును. అనగా పాపులను ఈ నరకంలోనే పడవేయబడును. అందుకే ఈ జీవితం నుండి ప్రయోజనం పొందుము. సత్కార్యములను కొనసాగించుటకు ప్రయత్నించుము. ఈ ఉద్దేశముతో ప్రసంగించుచుండిరి. మరల వారిట్లు తెల్పిరి. మీరు ఆశ్చర్యపోవుచున్నారా?. స్వర్గపు ద్వారము యొక్క ఒక ద్వారము పట్టి నుండి రెండవ పట్టి వరకు 40 సంవత్సరముల ప్రయాణపు దూరము ఉండునని మీకు తెలియజేయడం జరిగిందా?. ఒక రోజు తప్పకుండా అది కూడ స్వర్గవాసులతో నిండిపోవును. నన్ను నేను పరీక్షించుకొని చూశాను. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్నటువంటి ఏడుగురు వ్యక్తులలో ఒకరిని. చెట్ల ఆకులు తప్ప మాకు తినడానికి మరేమి దొరికేవి కావు. అనగా మేము చాలా దుర్భర జీవితాన్ని గడిపాము. చెట్ల ఆకులను మేము తినే వారము. చివరికి మా దవడలు గాయాలు పడినవి. ఆ తరువాత వారు తమ ఘటనను గూర్చి తెల్పుచూ ఇట్లనిరి. నాకు ఒక దుప్పటి దొరికింది. దానిని నేను చింపి నా కొరకు మరియు సాఅద్ బిన్ మాలిక్ కొరకు రెండుగా చేశాను. ఇది మా పరిస్థితి. సరిగా కప్పుకోవడానికి కూడ మాకు దుప్పట్లు ఉండేవి కావు. సగం దుప్పటిని నేను కప్పుకునే వాడిని, మరో సగం దుప్పటిని మాలిక్ కప్పుకునేవాడు. కాని నేడు మనలో ఎవరైన మేలుకున్నచో అతడు ధనవంతుడిగా మేలుకొనును. నేను ఇతరుల కన్న గొప్పవాడిననే భావన నాలో కలుగ కూడదని నేను అల్లాహ్ ఆశ్రయమును కోరుచున్నాను. నేను దేవుని దృష్టిలో అందరికన్న చిన్నవాడిని. నేను అందరి కన్న తక్కువగా నన్ను భావించుకుంటాను. ఇది నా పరిస్థితి. కాని నేడు పరిస్థితులు మారిపోయాయి. సంపద పెరిపోయింది. కావున మీరు చాలా కలత చెందాలి.

గతంలో ఏ ప్రవక్తుత్వ ప్రభావం కూడ అంతరించిపోకుండా లేదు. చివరికి వారి చక్రవర్తిత్వం వారి నుండి తీసుకోబడును. ఆపై మీరు సత్యాన్ని తెలుసుకుంటారు. దైవాదేశాలను గూర్చి మీకు మా తరువాత అనుభవం వచ్చును. (సహి ముస్లిం కితాబుల్ జిహద్, ..బాబ్ హదీస్ 2967).

వారు (రజి) ఇట్లు తెల్పిరి. ముసల్మానులలో కూడ ప్రాపంచికత వచ్చును. ఆ సమయంలో నేను మీకు తెలుపునవి సరైనవే అని అర్థమవును. కాని మీరు ఎల్లప్పుడు దేవుని వైపు శ్రద్ధను చూపుము. ఆధ్యాత్మికత వైపు ఆసక్తి కనబర్చుము. ఫలితముగా మీకు స్వర్గములో ప్రవేశించుటకు అర్హత లభించును.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ (రజి). హజ్రత్ సాఅద్ బిన్ ఉబాదహ్ (రజి) అన్సార్ తెగకు చెందిన ఖజ్‌రజ్ శాఖలోని బనూ సఅద వంశానికి చెందినవారు. వారి తండ్రి గారి పేరు ఉబాదహ్ బిన్ దులైం, మరియు తల్లి పేరు అమ్రా. వీరు మసూద్ బిన్ ఖైస్ గారి మూడవ కుమార్తే. వీరి తల్లిగారికి కూడ నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేయు భాగ్యము లభించినది. హజ్రత్ సాఅద్ బిన్ ఉబాదహ్ (రజి) మరియు హజ్రత్ సాఅద్ బిన్ జైద్ అష్అలి గారి పిన్నమ్మ కుమారుడు. హజ్రత్ సాఅద్ బిన్ జైద్ బద్ర్ అనుచరులలో ఒకరు. హజ్రత్ సాఅద్ (రజి) రెండు వివాహాలు చేసుకున్నారు. మొదటి భార్య ఫుజియ్యా బిన్త్ సఅద్ కాగా, వీరికి సయీద్, ముహమ్మద్, అబ్దుర్రహ్మాన్‌లు జన్మించారు. రెండవ భార్యపేరు ఫుకయ్యా బిన్త్ ఉబైద్ కాగా, వీరికి ఖైష్, ఉమామ, సదూస్‌లు జన్మించిరి. (అంత్తబుకాతుల్ కుబ్రా, లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 460, 461, సయీద్ బిన్ ఉబాదహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

మందూస్ బిన్త్ ఉబాదహ్ హజ్రత్ సాఅద్ బిన్త్ ఉబాదహ్ చెల్లెలు. వీరు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేసి ఇస్లాంను స్వీకరించిరి. హజ్రత్ సాఅద్ బిన్ ఉబాదహ్‌కు లైలా బిన్త్ ఉబాదహ్ అను మరొక చెల్లెలు గలదు. వారు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి బైఅత్ చేసి ఇస్లాంను స్వీకరించిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 8, పుట 277, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

హజ్రత్ సాఅద్ బిన్ ఉబాదహ్ (రజి) గారి ఉర్ఫ్ అబూ సాబిత్. మరి కొందరు వారి ఉర్ఫ్‌ను అబూ ఖైస్ అని కూడ పేర్కొన్నారు. కాని మొదటి ఉర్ఫ్‌యే సరైనదని తెలుస్తుంది. అనగా అబూ సాబిత్. హజ్రత్ సాఅద్ బిన్ ఉబాదహ్ (రజి) అన్సార్‌కు చెందిన ఖజ్‌రజ్ తెగకుచెందిన బనూ సాఅద వంశీయులకు పర్యవేక్షులుగా ఉండేవారు. హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ (రజి)నాయకులు, దయాళువులైన వ్యక్తి. అన్ని యుద్ధములలో అన్సార్ పతాకము వారి వద్ద వుండెను. వారు అన్సార్‌లో గౌరవము, అధికారము కలిగి వుండిరి. వారి నాయకత్వమును వారి జాతి ఒప్పుకొనేది. (ఉసదుల్ ఘాభా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 2, పుట 441, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

మూర్ఖత్వ కాలములో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్‌కు అరబ్బీ చదవడం, వ్రాయడం వచ్చేది. వాస్తవానికి అప్పుడు వ్రాయడం చాలా తక్కువ మందికి వచ్చేది. వారు ఈత, బాణము నడుపుటలో కూడ నైపుణ్యము కలిగి వుండిరి. ఈ విషయములలో నిష్ణాతులైన వారిని సంపూర్ణులని భావించేవారు. మూర్ఖత్వపు కాలంలో హజ్రత్ సాఅద్ బిన్ ఉబాదహ్ (రజి) మరియు వారి కంటే పూర్వము వారి తల్లి దండ్రులు తమ కోటలో ఎవరికైన మాంసం, క్రొవ్వు కావాలని అనుకున్నచో వారు దులైమ్ బిన్ హారిస్ కోటలోకి రావచ్చునని ప్రకటణలు చేసేవారు. హషామ్ బిన్ ఉర్వ తమ తండ్రిచే ఇట్లు ఉల్లేఖించిరి. కొవ్వు లేదా మాంసము ఆశించు వారు సాద్ బిన్ ఉబాదహ్ వద్దకు రావలెనని వారు తమ కోట నుండి ప్రకటన చస్తున్నప్పటి నుండి నాకు సాద్ బిన్ ఉబాద తెలుసు. అనగా వారు జంతువులను కోసి వాటి మాంసాన్ని పంచిపెట్టేవారు. వారి కుమారుడు కూడ ఇదే విధంగా ప్రకనటనలు చేసేవారు. మరల వారిట్లనిరి. నేను యువకుడిగా ఉన్నప్పుడు మదీనాలోని మార్గాలలో నడుస్తున్నాను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) మాతో పాటే నడుస్తున్నారు. హష్షామ్ బిన్ అర్వా తన తండ్రితో మరల ఇట్లు ఉల్లేఖించిరి. నేను వయస్సులో ఉండగా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) మాతో పాటే నడుస్తుండిరి. వారు మదీనా నుండి నజద్ వైపు 8 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి తమ పంట పొలాల వైపు వెళ్ళుచుండిరి. వారిట్లనిరి. ఓ యువకుడా! ఇటువైపు రమ్ము. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ వారి తండ్రిని పిలిపించిరి. వారిట్లనిరి. ఓ యువకుడా ఇటు రమ్ము. సాఅద్ బిన్ ఉబాదహ్ కోటపై ఎవరైన ప్రకటన చేస్తూన్నట్లుగా నీకు కనిపిస్తున్నారా? చూడుము అని ప్రశ్నించిరి. కోట సమీపంలోనే ఉన్నది. నేను అటువైపు చూశాను. లేదు అని సమాధానమిచ్చాను. అందుకు వారు నీవు సత్యము పలుకుచున్నావు అని అనిరి.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 460-461, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) ( ఉమ్దతుల్ ఖారి సంపుటి 16, పుట 279, కితాబు ఫజాయిలు స్సహాబ, దారుల్ అహాయ అత్తరాసుల్ అరబి, బెహ్రూత్ 2003)

బహుశా హజ్రత్ సాఅద్ బిన్ ఉబాదహ్ (రజి) ఎంతటి విశాల హృదయంతో ధానాలు చేసేవారో వారి తరువాత వారి సంతానం అంతటి విశాల హృదయంతో దానాలు చేయలేక పోయింది. అందుకే అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ఆ యువకుడిని ప్రశ్నించెను.

హజ్రత్ నాఫిఅ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) హజ్రత్ సాఅద్ బిన్ ఉబాదహ్ (రజి) కోట నుండి వెళ్ళుచున్నప్పుడు

వారు నాతో ఇట్లనిరి. ఓ నాఫిఅ! ఇది వారి తాతా ముత్తాతల ఇల్లు. సంవత్సరమలో ఒకసారి ఎవరైన మాంసంను లేదా క్రొవ్వును తినాలి అని అనుకున్నవారు దులైం ఇంటికి రమ్మని పిలుచేవారు. ప్రస్థుతం దులైం మృతి చెందినప్పుడు, ఉబాదహ్ కూడ అలాగే ప్రకటన చేయించేవాడు. ఉబాదహ్ మృతి చెందినప్పుడు సాఅద్ అలాగే ప్రకటించేవాడు. ఆతరువాత నేను ఖైస్ బిన్ సాఅదను కూడ అలాగే ప్రకటించుచుండగా చూశాను. ఖైస్ అందరి కన్న ఎక్కువ దయాగుణం గలవారిలో ఒకరు.

(అల్ ఇస్తియాఅబ్ ఫి మాఅరుఫతు స్సహాబ, సంపుటి 2, పుట 595, ... దారుల్ జీల్ బెహ్రూత్ 1992)

ఈ కథనము ద్వారా తెలియునదేమనగా వారి కుమారులు కూడ ఆ పరంపరను కొనసాగిస్తూనే వచ్చారు. కాని తరువాత కాలంలో పరిస్థితులు అలా లేకుండెను. హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ బైఅతె అఖ్బ సానియా సందర్భమున ఇస్లాం స్వీకరించిరి.(సీరతుస్సహాబ, సంపుటి 3, పుట 375, దారుల్ ఇషాఅత్ కరాచి 2004)

సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో వారి జీవిత విషయములు ఇట్లు ప్రస్తావించబడినవి. నబ్వీ 13వ సం॥లో జిల్‌హజ్జ నెలలో హజ్ సందర్భమున ఔస్, ఖజ్రజ్‌నకు చెందిన అనేక మంది మక్కా వచ్చిరి. వీరిలో 70 మంది ముస్లిములైరి లేక ఇస్లాంలో చేరదలచిరి. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకొనుటకు మక్కాకు చేరుకొనిరి. ముసైబ్ బిన్ ఉమైర్ (రజి) కూడ వారి వెంట గలరు. ముసైబ్ బిన్ ఉమర్ తల్లి బ్రతీకే యున్నది, కాని అవిశ్వాసురాలు. అయినా కూడ వీరిని చాలా బాగా ప్రేమించేది. వారు వస్తున్న విషయం వారి తల్లికి తెలియగానే ముందుగా తనను కలిసిపొమ్మని కబురు పంపిరి. ఆ తరువాత ఎక్కడికైన వెళ్ళమని తెల్పిరి. అందుకు ముసైబ్ (రజి) తన తల్లికి ఇప్పటి వరకు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలువలేదు. నేను ముందుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకున్న తరువాతనే నిన్ను కలుసుకొనుటకు వచ్చెదనని తిరిగి కబురు పంపెను. కావున అలా వారు ముందుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని అక్కడి విషయాలు అన్ని తెలియజేసి ఆ తరువాత వారు అనుమతి తీసుకొని తన తల్లి వద్దకు వెళ్ళిరి. వారి తల్లి ముందుగా తనను ఎందుకు కలువలేదనే విషయంలో నిప్పులు కురుపించుచుండెను. వారిని చూసి చాలా సమయం ఏడ్చినది, తన బాధలను తెల్పుకున్నది. అందుకు ముసైబ్ (రజి) తన తల్లితో అమ్మా! నేను నీకు ఒక మంచి మాటను తెల్పుచు న్నాను. అది నీకు చాలా లాభమును చేకూర్చును. ఈ సమస్యలన్నింటిని పరిష్కారమును కూడ చూపించును అని విన్నవించుకొనిరి. అందుకు వారి తల్లి అదేమి? అని ప్రశ్నించెను. ముసైబ్ (రజి) చాలా మెల్లిగా అదేమనగా నీవు విగ్రహారాధనను వీడి, ఇస్లాంను స్వీకరించుము. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించుము అని చెప్పిరి. ఆమే పటిష్టమైన విగ్రహారాధకురాలు కావున ఈ విషయం వినగానే అరవడం ప్రారంభించెను. ఆపై ఆ నక్షత్రాల ప్రమాణం! నేను నీ మతమును ఎన్నడు స్వీకరించను అని సమాధానమిస్తూ తన బంధువులకు తన కొడుకును పట్టుకొని బంధించమని సైగలు చేసిరి. కాని హజ్రత్ ముసైబ్ (రజి) ఎంతో చాకచక్యముగా అక్కడి నుండి తప్పించుకొని వారికి దొరకకుండా పారిపోయిరి.

బైఅత్ అక్బా సానియాను గూర్చి ఈ విధముగా వ్రాయబడింది. అన్సార్ వస్తున్నట్లు ముస్అబ్ ద్వారా ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమాచారము అంది యుండెను. వారిలోని కొందరు హుజూర్ (స)ని వ్యక్తిగతంగా కలిసి వుండిరి. ఆ సందర్భమున విడిగా ఒక సమావేశము, భేటి జరగవలసి వుండెను. అందుకే హజ్ ప్రార్ధన పూర్తి అయిన తర్వాత జిల్‌హజ్జ మధ్య తేదీన అర్ధ రాత్రి గత సంవత్సరం కలిసిన లోయలోనే వచ్చి కలవాలని నిర్ణయించబడెను. అంతేగాకా అందరు ఒకేసారి గాకుండా, ఒక్కొక్కరు, లేదా ఇద్దరు ఇద్దరు కలసి నిర్ణయిత సమయం ప్రకారం అక్కడికి చేరుకోవాలని కూడ సూచించిరి. పడుకున్న వారిని నిద్ర లేపకూడదు, ఇతరుల కోసం ఎదురు చూడకూడదు, అక్కడ ఉన్నటువంటి వారు తప్పక చేరుకోగలరు అని కూడ సూచించిరి. కావున నిర్ణీత తేదీన రాత్రి రాగానే ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా తమ గృహము నుండి బయలు దేరిరి. మార్గములో తమ చిన్నాన అబ్బాస్‌ను కూడ వెంట తీసుకొనిరి. వారు అప్పటి వరకు అన్యారాధకులుగా వుండిరి. కాని వారికి ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అమితమైన ప్రేమ వుండెను. హాషిమ్ వంశానికి నాయకులు కూడ. ఇద్దరు కలిసి ఆ లోయకు చేరుకొనిరి. అన్సార్ కూడ ఒక్కొక్కరు ఇద్దరిద్దరు వచ్చి చేరుకొనిరి. అలా వారు 70 మంది వరకు ఏకమైయ్యారు. వారిలో ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలకు చెందినవారు గలరు. అందరి కంటే అబ్బాస్ ఇట్లు చర్చ మొదలు పెట్టిరి. ఓ ఖజ్రజ్ పక్ష ప్రజలారా! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ వంశములో గౌరవనీయులు, మర్యాదస్తులుగా వున్నారు. ఆ వంశము నేటి వరకు వారికి రక్షణ కల్పిస్తున్నది. ప్రతి ప్రమాద సమయమున వారికి అండగా నిలిచినది. కాని ముహమ్మద్ తమ వంశమును వీడి మీ వద్దకు వచ్చుటకు సంకల్పించాడు. మీరు ఇతనిని తమ వద్దకు తీసుకొని పోదలచినచో అన్ని రకాలుగా వీరికి రక్షణ కల్పించవలసి వుండును. ప్రతి శత్రువును ఎదుర్కోవలసి వుండును. ఇందుకు మీరు సిద్ధముగా వున్నచో మంచిది. లేనిచో ఇప్పుడే స్పష్టముగా చెప్పండి. ఎందుకనగా స్పష్టముగా చెప్పుటయే మంచిది అని తెల్పిరి. అన్సార్ తెగలోని పెద్ద మనిషిగా, ప్రభావితమైన వ్యక్తిగా వున్నటువంటి అల్‌బరా బిన్ మారూర్ ఇట్లనిరి. ఓ అబ్బాస్! మేము నీ మాట విన్నాము. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తమ పవిత్ర నోటితో కొన్ని విషయములు చెప్పవలెనని, మాపై మోపదలచిన బాధ్యతను వారే చెప్పాలని మేము ఆశిస్తున్నాము అని తెలిపెను. అప్పుడు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మొదటగా పవిత్ర ఖుర్‌ఆన్‌లోని కొన్ని సూక్తులు పఠించి, ఒక సంక్షిప్త ఉపన్యాసము చేసిరి. ఇందులో ఇస్లాం బోధన ప్రస్తావించిరి. అల్లాహ్ హక్కులు, ప్రజల హక్కులను వివరిస్తు ఇట్లనిరి. మీరు మీ బంధు మిత్రులను రక్షించుకున్నట్లే అవసరమొచ్చినప్పుడు నాతో వ్యవహరించవలెనని నేను మీతో ఆశిస్తున్నాను. వారు సల్లం ఉపన్యాసము ముగించిన తర్వాత అరబ్ ఆచారము మేరకు అల్ బరా బిన్ మారూర్ వారి సల్లల్లాహు అలైహి వసల్లం హస్తమును తమ చేతిలో తీసుకొని ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! మిమ్ములను సత్యముతో పంపిన అల్లాహ్ తఆలా ప్రమాణముగా మేము తమరిని మా ప్రాణముల వలె రక్షిస్తాము. ఎందుకనగా మేము ఖడ్గముల నీడలోనే పెరిగినాము. వారింకా తమ మాట ముగించుకోక ముందే అబుల్ హైసమ్ బిన్ తైహాన్ వారి మాటను అడ్డుకొని ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! యస్రబ్ యూదులతో మాకు చాలా కాలంగా సత్సబంధములు గలవు. మీకు సహకరించినచో వారు దూరమైతారు. కావున అల్లాహ్ తఆలా మీకు విజయము నొసంగినప్పుడు మీరు మమ్ములను వీడి మీ మాతృ దేశమునకు వెళ్ళిపోయినచో మేము అటు కాకుండా ఇటు కాకుండా వుండిపోతాము అని తన భయాందోళనను తెలిపెను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చిరునవ్వు నవ్వి ఇట్లనిరి. అలా ఎన్నటికి జరగదు. మీ రక్తము నా రక్తము. మీ మిత్రులు నా మిత్రులు. మీ శత్రువులు నా శత్రువులగుదురు. బదులుగా అబ్బాస్ బిన్ ఉబాదహ్ అన్సారి తమ సహచులను చూస్తు ఇట్లనిరి. ఓ ప్రజలారా! ఈ ప్రతిజ్ఞ, ఒప్పందము భావము మీకు తెలుసునా? దీని భావమేమనగా ఇప్పుడు మీరు ప్రతి నల్ల, తెల్ల జాతీయునికి ఎదురుకొనుటకు సిద్ధము కావలెను. ప్రజలు ఇట్లనిరి. ఆవును మాకు తెలుసు. కాని ఓ రసూలుల్లాహ్! దీనికి బదులుగా మాకు ఏమి లభించును ?అని ప్రశ్నించిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మీకు అల్లాహ్ స్వర్గము లభించును. అతని బహుమానములలో అన్నిటి కంటే పెద్ద బహుమానము అదే. ఈ వ్యాపారము మాకు ఆమోదయోగ్యమేనని అందరు ముక్థకంఠముగా చెప్పిరి. కావున ఈ 70 మందితో కూడిన బృందము ఒక రక్షణాత్మక ఒప్పందముతో వారి హస్తమున అమ్మబడిరి. ఈ అమ్మకము పేరే బైఅతె అఖ్బా సానియా.

ఈ బైఅత్ జరిగిన తర్వాత వారు సల్లం వారితో ఇట్లనిరి. మూసా తమ జాతిలోని పన్నెండు మందిని పర్యవేక్షకులుగా నియమించిరి. కావున నేను కూడ మీలోని పన్నెండు మందిని పర్యవేక్షకులుగా నియమించదలచితిని. వారు మీకు పర్యవేక్షకులుగా వుందురు. వారు నా కొరకు ఈసా పన్నెండు మంది శిష్యుల వలె పని చేయుదురు. తమ జాతి గురించి నాకు జవాబుదారీగా

వుందురు. మీరు సముచితులైన వ్యక్తుల పేర్లు నాకు సూచించండి అని కోరిరి. కావున పన్నెండు మంది పేర్లు సూచించబడెను. వారిని వారు సల్లం ఆమోదించిరి. వారిని ఒక్కొక్క తెగకు పర్యవేక్షలుగా నియమించి, వారి బాధ్యతలను వివరించిరి. కొన్ని తెగల కొరకు వారు ఇద్దరిద్దరిని నియమించిరి. పర్యవేక్షకులను నియమించిన తర్వాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ అన్సార్‌తో ఇట్లనిరి. మీరు అతి జాగ్రత్తగా వ్యవహరిస్తు ఇక్కడి నుండి వెళ్ళిపోండి. ఎందుకనగా ఖురైషీల మనుషులు రహస్యముగా అన్ని చోట్ల నిఘా పెట్టుతున్నారు. కావున ఈ ఒప్పందము గురించి వారికి తెలియ కూడదు. లేనిచో ఇబ్బందులు ఎదురగును. ప్రస్తుతం వారు నచ్చజెప్పుచుండగానే, ఆ అంధాకార చీకటిలో ఒక షైతాన్ పిలుపు వినబడెను. అనగా ఎవరో ఒకరు దాక్కొని యుండెను. రహాస్యమును తెలుసుకొనుటకు ప్రయత్నించుచుండిరి. ఓ ఖురైష్‌లారా! ఇక్కడ ఏం జరుగుతుందో మీకు ఏమైనా తెలుసునా?. (నవూజ్ బిల్లాహ్) తిరస్కరించబడిన వారు, వారి శిష్యులు మీకు వ్యతిరేకముగా ఏఏ పన్నాగాలు చేస్తూన్నారో మీకు తెలుసా?. ఆ పిలుపు అందరిని ఒక్కసారిగా వనికించింది. అయినా కూడా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిశ్చింత్తముగా ఉంటూ వారితో మీరే ఏ విధముగా ఇక్కడికి చేరుకున్నారో అదే విధముగా ఒక్కొక్కరు, ఇద్దరిద్దరు మీమీ స్థావరాలకు వెళ్ళిపోండి. అబ్బాస్ బిన్ నజ్‌లా అన్సారి ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం మాకు ఎవరిని గూర్చి భయము లేదు. ఒకవేళ మీరు మాకు అనుమతినిచ్చినచో రేపు ఉదయమే మేము ఈ ఖురైష్‌లపై దాడి చేసి వారి దౌర్జన్యాలకు ప్రతీకారంను తీర్చుకుంటాము. అందుకు హుజూర్ (స) కాదు కాదు, ఇప్పటి వరకు నాకు అందుకు అనుమతి లభించలేదు అని సమాధానమిచ్చిరి. మీరు మౌనంగా మీ మీ గుడారాలకు వెళ్ళిపోండి. ఫలితముగా అందరు ఒక్కొక్కరు లేదా ఇద్దరు ఇద్దరు చొప్పున నక్కిన పాదాలతో ఆ లోయలో నుండి బయటికి వచ్చిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తమ పిన్నాన అబ్బాస్ తో కలిసి మక్కాకు చేరుకొనిరి. ఖురైష్‌లకు రాత్రి ఏదో ఒక ఒప్పందం జరిగిందనే విషయం తెలియగానే ఉదయం వేళ మదీనా వారు ఉన్నటువంటి గుడారాల వద్దకు చేరుకొని ఇట్లనిరి. మీతో మాకు చాలా కాలం నుండి సత్సంబంధాలు గలవు. ఆ సత్సంబంధాలను చెడగొట్టుకోవాలని మేము భావించడం లేదు. కాని నిన్నటి రాత్రివేళ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)తో ఏదో రహస్య ఒప్పందం జరిగినట్లు మాకు తెలిసింది. అలా ఎందుకు చేశారు ? అని ప్రశ్నించిరి. ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలలో అనేకులు విగ్రహారాధకులు కూడ ఉన్నారు. వారిలో ఈ ఒప్పందము గురించి తెలియని వారు కూడ అనేకముగా ఉన్నారు. కావున వారు ఈ ఒప్పందంను గూర్చి ఆశ్చర్యపోతు అలాంటి ఒప్పందం ఏమి జరుగలేదని ఖచ్చితముగా తెల్పిరి. తరువాత కాలంలో దాంబికుల నాయకుడిగా ముద్రపడిన అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ అతడు కూడ ఆ సమూహంలోనే ఉండెను. అలా ఎన్నడు జరుగదు. ఎందుకనగా మదీనా వారు ఏదైన ఒప్పందం చేసుకోవడం అది కూడ నాకు తెలియకుండా, నన్ను సంప్రదించకుండా అలా ఎన్నడు జరుగదు అని ఖరాఖండిగా సమాధానమిచ్చిరి. మొత్తానికి ఖురైష్‌ల అనుమానం దూరమైంది. వెనుకకు తిరిగి వచ్చారు. వారు వెళ్ళిన కొద్ది సమయంలోనే మదీనా వారు కూడ వెంటనే మదీనాకు ప్రయాణమైయ్యారు. కాని వారు అక్కడి నుండి వెళ్ళిపోయిన కొద్ది సమయం తరువాత ఖురైష్‌లకు మరల రాత్రివేళ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మదీనా వారు ఒక ఒప్పందమును కుదుర్చుకున్నారనే విషయానికి గట్టి ఆధారము లభించినది. అందుకని వారు మదీనా వారిని వెంబడించసాగిరి. బృంద సభ్యులందరు వెళ్ళిపోయారు. కాని చివరిలో సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) ఉండిపోవడం వలన వారు వారిని పట్టుకొని, మక్కాలోని రాళ్ళనేలలో చాలా ధారుణంగా హింసించిరి. తల వెంట్రుకలు పట్టుకొని అటు ఇటు ఉపిరి. చివరికి సాఅద్ మిత్రులకు అనగా జుబైర్ బిన్ ముఅతమ్ మరియు హారిస్ బిన్ హర్బ్‌లకు విషయం తెలియగా వారిని ఖురైష్‌ల నుండి విడిపించిరి.

సాద్ బిన్ ఉబాదహ్ గురించి ఇంకా కొన్ని విషయములు గలవు. వాటిని వచ్చే ఖుత్బాలో ప్రస్తావింతును. ఇన్‌షాఅల్లాహ్.

"అతి శ్రేష్ఠమైన తేజస్సు మానవుడికి ఇవ్వబడినది, అనగా సంపూర్ణ మానవుడికి. ఆ తేజస్సు దేవదూతలలో లేదు, నక్షత్రాలలో లేదు, చంద్రునిలో లేదు, సూర్యునిలో లేదు, భూ మండలంపై గల నదులలో లేదు, సముద్రాలలో లేదు, ముత్యాలలో లేదు, పగడాలలో లేదు, వజ్ర వైఢుర్యాలలో లేదు, మొత్తానికి ఆ తేజస్సు భూమ్యాకాశాలలో గల ఏ వస్తువులలోను లేదు. కేవలం మానవునిలోనే గలదు. అనగా, సంపూర్ణ మానవునిలో. సంపూర్ణత యొక్క ఆరంభము, అంతము, ఉన్నత స్థాయి, శ్రేష్ఠమైన స్థాయి గల వారు కేవలం మన ప్రియతమ ప్రవక్త, ప్రవక్తల నాయకుడు, జీవన కారకుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రమే. " (ఆయినా కమాలాతే ఇస్లాం)

"హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రవక్తల నాయకుడిగా, (ఖాతమున్నబియీన్‌గా) విశ్వసించనంత వరకు, మనో వాంచనల నుండి దూరము ఉండనంత వరకు, తమ సంభాషణల, ఆచరణల ద్వారా హుజూర్ (స) ఖాతమున్నబియ్యీన్‌గా నిరూపించనంత వరకు మీరు స్వచ్ఛమైన ముస్లింలు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని అనుసరించు వారు కాజాలరని నిశ్చయముగా గుర్తుంచుకోగలరు. ......... హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శాశ్వత ప్రవక్తుత్వమును ప్రపంచములో స్థిరపర్చుటకు, అసత్య ప్రవక్తుత్వములను అంతమొందించుటకు అల్లాహ్ తాలా నా హృదయములో ఈ ఉద్రేకమును రేపెను. అంతేగాకా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వమును, గౌరవమును మరల స్థిరపర్చుట కోసమే అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను సృష్టించెను. (మల్ఫూజాత్ సంపుటి 2, పుట 64)

మరల మన ప్రవక్త (స) ను పొగుడుచూ తమ అరబీ పద్యములో ఈ విధముగా వ్రాసిరి.

"ఓ నా ప్రవక్తా! నీవు ప్రేమా మార్గం ద్వారా నా హృదయములో, నా మేథస్సులో, నా ఆత్మలో ప్రవేశించావు. ఓ నా ప్రవక్త! నా ఆత్మ ఏనాడో నీ అధీనములోనికి చేరినది. కావున నా శరీరము నీ వద్ద విహరించుటకు తపన పడుచున్నది. నాకు విహరించు భాగ్యము లభించినచో ఎంత బాగుండునో!.

మరల వారు ఇట్లు తెల్పిరి:

ఓ నా ప్రవక్తా ! నేను తప్పక మరణించెదను, కాని నా హృదయములో గల నీ ప్రేమకు ఎన్నడు మరణం లేదు. నా సమాధి నుండి కూడ నీ ప్రేమాభిమానాల సంభాషణలే వినిపిస్తుంటాయి.

ప్రియ శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) హృదయములో ప్రవక్త (స) గారి కోసం తమను తాము అర్పితం చేసుకోవాలనే తపన ఉండేది. దానిని వారు (అ) ఈ విధముగా వివరించిరిః-

" నా ప్రాణము, నా దేహం అన్ని ముహమ్మద్ (స) మార్గంలో అర్పించడమైనవి. ఇదే నా హృదయాకాంక్ష. నా ఆకాంక్ష నెరవేరినచో ఎంత భాగుండెనో!."

మరల వారు ఇట్లు తెల్పిరి:

ఓ నా ప్రవక్తా! ఒకవేళ, మీ వీధిలో మీ అభిమానుల తలలు నరికి వేయబడుచున్నచో, అందరికన్న ముందర నేనే మీ అభిమానినని అని ఎలుగెత్తి ప్రకటించెదను. (ఆయినా కమాలాతే ఇస్లాం)

"ఒకవేళ హిందువులు, ఆర్యులు మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని దైవ ప్రవక్తగా స్వీకరిస్తూ, ఇక ముందు వారిని వ్యతిరేకించకుండా, దుర్భాషలాడకుండా ఉండుటకు సిద్ధముగా ఉన్నచో అహ్మదీయులమైన మేము ఎల్లప్పుడు వేధాలను, ఉపనిషత్తులను, వారి పండితులను గౌరవిస్తూ, వారి పట్ల ప్రేమాభిమానాలతో వ్యవహరించు కొందుమని అందరి కన్న ముందు ఆ ఒప్పంద పత్రముపై సంతకము చేయుటకు నేను సిద్ధముగా ఉన్నాను. ఒకవేళ అలా ఆచరించని యెడల మేము మూడు లక్షల రూపాయలను జరిమానగా హిందువులకు చెల్లించెదమని తెల్పుచున్నాను. కావున హిందువులు స్వచ్ఛందముగా సంధిని కోరుచున్నచో వారు కూడ ఈ విధముగా ఒప్పంద పత్రముపై సంతకాలు చేసి ఇవ్వవలెను. ఆ ఒప్పంద పత్రములో వ్రాయబడు అంశం ఈ విధముగా ఉండవలెను. మేము హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వమును అంగీకరించెదము, మరియు వారి(స)ని దేవుని సత్య ప్రవక్తగా విశ్వసించెదము. ఇకపై వారిని గౌరవముగా పిలుచుకొందుము. మీరు గౌరవించినట్లే గౌరవించెదము. ఒకవేళ ఒప్పందము ప్రకారం నడుచుకొనని యెడల మేము కూడ మూడు లక్షల రూపాయలను అహ్మదీయులకు జరిమానగా చెల్లించెదము.(పైఘామే సులహ్, పుట 25)

(ఖుత్బాత్ తాహిర్, ఖుత్బా జుమఅ, 19-నవంబరు-1982)

మహా ప్రవక్త (స.అ.స) గారి ఉపదేశం ప్రకారం "అతడు అల్లాహ్‌ను చూస్తున్నాడు, లేదా అల్లాహ్ తఆలా అతన్ని చూస్తున్నాడు" అనే విశ్వాసంతో వాటిలో పూర్తిగా లీనమై నమాజులు స్థాపించాలి (చెయ్యాలి). (2-జనవరి-1948, రతన్ బాగ్,లాహోరు)

సామూహిక నమాజ్ అవసరం, ప్రాముఖ్యత గురించి **హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ (రజిఅ) అహ్మదియ్యులకు ఇలా ఉపదేశించారు:-** "ముసల్మానులు సామూహిక నమాజ్ యొక్క అవసరాన్ని మర్చిపోవడమే, వారిలో విభేదాలు మరియు భేధాభిప్రాయాలు రావడానికి ప్రధాన కారణము. ఈ ఆరాధనలో అల్లాహ్ తఅలా అనేక వ్యక్తిగత, సామాజిక శుభాలను ఏర్పాటు చేసినాడు. కానీ దురదృష్టవశాత్తు ముసల్మానులు వాటిని మర్చిపోయినారు. అయితే ఖుర్ఆన్ కరీమ్ నమాజ్ గురించి ఎక్కడ ఆజ్ఞాపించినా, సామూహిక నమాజ్ స్థాపించమనే ఆజ్ఞాపించింది. తప్ప కేవలం నమాజ్ మాత్రమే చేయమని ఎక్కడ ఆజ్ఞాపించలేదు. దీంతోనే 'సామూహిక నమాజ్ ధర్మ ముఖ్య సిద్ధాంతం' అని తెలుస్తుంది. అంతేగాదు, ఖుర్ఆన్ కరీం ఆయతును గమనిస్తే, నమాజ్‌కు సంబంధించి ఎక్కడ ఆజ్ఞాపంచినా సామూహిక నమాజ్ స్థాపించమని ఆజ్ఞాపించటంతోనే, కేవలం సామూహిక నమాజ్ మాత్రమే నమాజ్ అవుతుందని, ఏదైనా భరించలేనంత సమస్యఉంటే తప్ప సామూహిక నమాజ్‌ను వదిలిపెట్టరాదని తెలుస్తుంది. అనారోగ్యంగా ఉన్నవారు లేదాఊరికి వెళ్ళినవారు లేదా ఆ ఊళ్ళో ముస్లింలు ఎవరు లేకపోతే తప్ప, మరే కారణం చేతనైనా సామూహిక నమాజ్‌ను వదిలిపెట్టుట, నమాజ్‌ను వదిలిన దాంతో సమానము."

(తఫ్సీర్ కబీర్, స॥-1, పుట-105, ఇంగ్లాండు ప్రచురణ)

హజ్రత్ ఖలీఫతుల్ మసిహ్ రాబే (రహ) ఆరాధనల వైపు ప్రత్యేక దృష్టిని సారించమని సూచిస్తూ, అంతర్గత శాఖలకు ఇలా తెల్పినారు:– "నేడు నేను మీకు మనలోని ఒక ముఖ్య బలహీనత గురించి తెల్పుతాను. మనలోని ఈ తరం పిల్లల్లో అనేక మందికి ఐదు వెళల నమాజ్‌లు స్థాపించే అలవాటు లేదు. అనేక మంది వృద్ధులకూ ఐదు వేళల నమాజ్‌లు స్థాపించే అలవాటు లేదు. ఇది నిత్యం మనకు గుర్తుండవలసిన విషయము, దీని గురించి ఆవేదన చెందవల్సిన విషయము. ఈ బలహీనతను అంతర్గత శాఖల ఎందుకు గుర్తించడంలేదు?. ఎందుకు ఆందోళన చెందడంలేదు?. అంతేకాదు నమాజులు స్థాపన మాత్రమే సరిపోదు. అర్థాన్ని నేర్చుకొని నమాజ్ స్థాపించటము అనివార్యము. కావున చిన్నా, పెద్ద, స్త్రీ,పురుషులందరికీ నమాజ్ అర్థము వచ్చి ఉండాలి.........మనం మన జమాత్‌ను నమాజ్‌లు చేసేవారిగా తీర్చిదిద్దాలి. ఖుర్ఆన్ కరీమ్‌లో నమాజ్‌ల గురించి ఉపదేశించిన విధంగా ఇంకా ఏ సత్కార్యము గురించి ఉపదేశించబడలేదు.......కావున ఖుర్ఆన్ కరీమ్ బోధనల ప్రకారం మనం మన ఆరాధన స్థాయిని పెంచుకోవాలి........ఇందుకై ప్రతి ఒక్కరికీ నమాజ్ అర్థము, అనువాదము తెలిసినప్పుడే ఐదు వేళల నమాజ్ అలవాటు అవుతుంది. మరో ముఖ్య విషయం, ఉదయం ఖురాన్ పఠణాన్ని అలవాటు చేసుకొని, ఉదయం ప్రతి ఒక్కరు కొంత భాగమైనా ఖురాన్‌ను తప్పనిసరిగా పఠించాలి. ఈ పునాది గనుక సుస్థిరం అయితే దీనిపై మహాద్భుతమైన ఆరాధన అనే కట్టడ నిర్మాణం చేయవచ్చు." (ఖుత్బా జుమఅ 24 నవంబర్ 1989)

మరో చోట ఇలా తెల్పినారు:-"గృహాల్లో మీ పిల్లల నమాజులను రక్షించకపోతే, బయటి ప్రపంచం ఎంత ప్రయత్నించినా, ఇండ్లల్లో ఇచ్చేటువంటి శిక్షణను ఇచ్చి నమాజీలను సృష్టించలేదు. కావున తమ పూర్తి శక్తి, సామర్థ్యాలతో నమాజీలను సృష్టించమని, నేను సభ్యులందరికీ ఉపదేశిస్తున్నాను.....ఒక వేళ మనం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నమాజులను రక్షించకపోతే, రాబోవు రోజుల్లో (బే నమాజీలు) నమాజులు చెయ్యనివారు తయారవుతారు. కావున మనం అసాధారణ కృషితో నమాజులను స్థాపించే ప్రయత్నం చెయ్యాలి. అయితే నేను ఇంతకు ముందే తెల్పినట్లు ఇండ్ల నుండే ఈ కృషి ప్రారంభంకావాలి."

(ఖుత్బాత్ తాహిర్, ఖుత్బా జుమఅ, 19-నవంబరు-1982)

**హజ్రత్ ఖలీఫతుల్ మసిహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఅలా ఇలా తెల్పినారు:-** "కావున ముందు వారిని కలుసుకునే, చివరి కాలంలో వచ్చిన ఈ జమాత్ సభ్యులు సహబాల అడుగుజాడల్లో నడుస్తూ, వారు (రజిఅ) తమ ఆరాధనా స్థాయిని పెంచుకున్నట్లే మనం కూడా మన ఆరాధనా స్థాయిని పెంచుకోవలసిన కర్తవ్యం మనపైఉన్నది. కేవలం ప్రపంచ పనుల్లోనే మునిగి ఉండకండి. అంతర్గత శాఖలు, జమాత్ వ్యవస్థలు ఇంత శాతం నమాజ్ చదివేవారయ్యారు, మా గ్రామంలో 40శాతం, 50శాతం, 60శాతం నమాజ్‌లు చదవేవారు తయారయ్యారని నివేదకలు పంపుతారు, కాని మనం మన (జమాత్) సభ్యులను 100శాతం ఆరాధకులుగా (నమాజులు చేసేవారిగా) మార్చుకోనిదే విశ్రాంతి తీసుకోకూడదు. ఇది కేవలం ఒక్క, సంస్థ పనే కాదు ప్రతి వ్యక్తి తన పరిస్థితి ఎలా ఉన్నదని సమీక్షించుకోవాలి." (ఖుత్బా జుమఅ ,1 డిసెంబరు 2017)

మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య ఆస్ట్రేలియా సాలానా ఇజ్తిమా సందర్భంగా హుజూర్ అన్వర్ గారు ఇలా తెల్పినారు:- "నమాజ్ స్థాపన పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపండి. ఇందుకై అసాధారణ కృషి చేయండి. ఎందుకంటే ఇదే కేంద్రబిందువు, ఇది సంస్కరించబడితే సర్వము సంస్కరించబడుతుంది. అభివృధి అంతా దీనితోనే ముడిపడి ఉన్నది. అల్లాహ్ తలా ఖుర్ఆన్ కరీమ్‌లో ఎవరైతే తమ నమాజులను రక్షించుకొంటారో, వారే సఫలీకృతులౌతారని తెల్పినాడు. నమాజ్ మాత్రమే ప్రపంచంలో ఇస్లాంకు విజయాన్ని అందిస్తుంది......కావున అల్లాహ్ ఆస్థానంలో సాష్టాంగాలు చేస్తూ, ఆయన ఆరాధనా హక్కును నెరవేర్యండి."

(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్- 23-1-2004)

మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య భారత్ సాలానా ఇజ్తిమా 2017-18 సందర్భంగా హుజూర్ అన్వర్ గారు పంపిన సందేశంలో ఇలా తెల్పినారు:- "నిజమైన విశ్వాసి భక్తి, శ్రద్ధలతో నమాజ్‌ను స్థాపిస్తాడని పవిత్ర ఖుర్ఆన్ మనకు తెలుపుతున్నది. అందువల్ల ఐదు వేళల నమాజ్ చెయ్యడాన్ని మీలో ప్రతి ఒక్కరూ ముఖ్య లక్ష్యంగా ఏర్పర్చుకోవాలి. మరియు సాధ్యమైనంత వరకు సామూహిక నమాజ్ చదువాలి. ఎందుకంటే ఒంటరిగా చేసే, నమాజ్ కంటే సామూహికంగా చేసే నమాజ్‌కే ఎక్కువ పుణ్యం లభిస్తుంది."

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తఅలా ఇలా తెల్పినారు:-**

"మస్జిద్‌ల దగ్గరగా నివసిస్తున్నవారు, వారి మస్జిద్‌ల్లో లేదా నమాజ్ సెంటర్లలో నమాజ్ చేసేందు కొరకు, ముఖ్యంగా ఫజర్ నమాజ్ కొరకు తప్పకుండా వెళ్ళాలి. ప్రపంచంలోని ప్రతి దేశంలోనూ మస్జిద్‌లను జనావాసాలుగా మార్చే ప్రయత్నం జరగాలి. ముఖ్యంగా జమాత్ అధికారులు, సేవకులు మరియు జీవితాంకితులు ఇటువైపు దృష్టి పెడితే నమాజ్‌ల హాజరు చాలా మెరుగయ్యే అవకాశం ఉంది." (ఖుత్బా జుమఅ 15 డిసెంబరు 2016)

అల్లాహ్ తలా మనందరికీ క్రమం తప్పకుండా నమాజ్‌ను, ముఖ్యంగా సామూహిక నమాజ్‌ను స్థాపించి, అల్లాహ్ అనుగ్రహాన్ని, సామీప్యతను పొందే అవకాశాన్ని కల్గించుగాక! అలాగే మన రాబోవు తరాలను కూడా నమాజీలుగా మార్చి, ఈ నమాజుల ద్వారానే హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ధర్మాన్ని సర్వ ధర్మాలపై ఉన్నతంగా చేసి చూపించే సౌభాగ్యాన్ని ప్రసాధించుగాక!! **(ఆమీన్)**


**ప్రవచనములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహాము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 23,30 JAN 2020 Issue No. 4,5.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# నమాజ్ ప్రాముఖ్యత మరియు విశిష్టత

**కూర్పు, అనువాదము;- ముహమ్మద్ ఇస్మాయీల్**

( మిగితా భాగం రాబోవు సంచికలో)

**హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ఇలా సెలవిచ్చారు;-**

‘‘నమాజ్‌ను మించిన జపములేదు. ఎందుకంటే...దీనిలో దైవస్తుతులు, క్షమాపణ ఉన్నాయి. నమాజ్ దూరూద్ షరీఫ్ మరియు సమస్తజపముల, స్మరణల కలయిక. దీనితోనే అన్నిరకాల ఆపదలు, దు:ఖాలు దూరమై, కష్టాలు తీరుతాయి. హజ్రత్ ముహమ్మద్ (స.అ.స)గారికి ఏదైనా బాధ కలిగితే వెంటనే, వారు నమాజ్ కొరకు నిలబడేవారు. అందు చేతనే అల్లాహ్ తఆలా ఇలా తెల్పినారు;- **“అలా బిజిక్‌రిల్లాహి తత్‌మిన్నుల్ ఖులూబ్”** అనగా;-మనశ్శాంతి మరియు ఆత్మ సంతృప్తి కొరకు నమాజ్‌ను మించిన మార్గం లేదు. నా దృష్టిలో నమాజ్ జపములన్నీటిలో అత్యుత్తమమైన జపము. నమాజ్‌ను అత్యంత భక్తి, శ్రద్ధలతో స్థాపంచాలి. (నమాజ్)లోని సాధారణ దుఆల తర్వాత మీ కొరకు మీ భాషలోనే దుఆలు చెయ్యండి. దీనితోనే మనశ్శాంతి లభించి అల్లాహ్ కోరితే సమస్యలన్నీ పరిష్కారమవుతాయి. అల్లాహ్‌ను జ్ఞాపకం చేసుకునే గొప్ప మార్గం నమాజ్. అందు వల్లనే **‘‘వ అఖి మిస్సలాత లిజిక్‌రీ’’ (సూరహ్ తాహా: 15)** అని తెల్పినాడు.

నమాజ్ ద్వారా ఆకాశమే మానవుని ముందు తలవంచుతుంది. నమాజ్ హక్కును నెరవేర్చేవారు ‘నేను మరణించాను, నా ఆత్మ కరిపోయి దైవ(అల్లాహ్) ఆస్థానంలో పడింది’ అని భావిస్తారు... ఈ భావనతో నమాజ్ స్థాపంచబడుతున్న ఇల్లు ఎప్పటికీ నాశనం కాదు. పవిత్ర హదీసుల్లో ఇలా ఉంది:- ఈ నమాజ్ హజ్రత్ నూహ్ (అ.స) కాలంలో ఉండి ఉంటే, ఆ జాతి ఎప్పటికీ నాశనమయ్యేది కాదు. మానవునిపై హజ్ షరతులతో కూడుకుని ఉంది. రోజాహ్ కూడా షరతులతోనే కూడుకుని ఉంది. జకాత్ సైతం షరతులతోనే కూడుకుని ఉంది, కానీ నమాజ్ కొరకు ఏ షరతులు విధించబడలేదు. అవి సంవత్సరానికి ఒక్కోసారే విధిగా చేయబడ్డాయి, గానీ నమాజ్ రోజుకు అయిదు సార్లు స్థాపంచమనే ఆజ్ఞ కలదు. కావున నమాజ్‌లో స్వచ్ఛత లేకపోతే, దానితో చేకూరవల్సిన శుభాలు చేకూరవు. అటువంటి బైఅత్ కూడా ఎలాంటి లాభాన్ని చేకూర్చదు.’’ (మల్ఫూజాత్, సంపుటి-6, పుట-421,422, 1985 ఎడిషన్ ప్రచురణ; ఇంగ్లాండ్)

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ సానీ(రెండవ) రజిఅల్లాహు అన్‌హు నమజ్ గురించి ఇలా తెల్పినారు:-**

**నమాజ్ స్థాపన అనేక రకాలుగా ఉంటుందని గుర్తుంచుకోవాలి.**

**మొదటి స్థాయి:-** మానవుడు క్రమం తప్పకుండా అయిదు వేళల నమాజ్‌లు చదువడం అనేది అన్నింటి కంటే తక్కువ స్థాయి, దీని కంటే అల్పమైన స్థాయేలేదు. ఏ ముస్లిమైతే, క్రమం తప్పకుండా ఐదు వేళల నమాజ్ ఎప్పుడూ వదలకుండా చేస్తాడో, అతడు విశ్వాసంలో అన్నింటి కంటే తక్కువ స్థాయిని పొందే వాడు అవుతాడు.

**నమాజ్ రెండవ స్థాయి:-** ఐదు వేళల నమాజ్‌లు సమయానికి చదువాలి. కావున ఏ ముస్లిమైతే, సమయానికి ఐదు నమాజులు స్థాపిస్తాడో అతడు నమాజ్ యొక్క రెండవ స్థాయిలో అడుగు పెడుతాడు.

**నమాజ్ మూడవ స్థాయి:-** సామూహిక నమాజ్ స్థాపించాలి. సామూహిక నమాజ్ స్థాపించడం ద్వారా మనిషి విశ్వాస మూడో స్థాయికి చేరుకుంటాడు.

**నమాజ్ నాల్గవ స్థాయి:-** మనిషి నమాజ్ అర్థాన్ని తెలుసుకొని, నమాజ్ చెయ్యాలి. నమాజ్ అర్థం ఎవరికైతే తెలియదో వారు తర్జుమాను నేర్చుకొని నమాజ్ చెయ్యాలి. మరియు తర్జుమా తెలిసిన వ్యక్తి, నేను నమాజ్ హక్కును పూర్తిగా నెరవేర్చినాను అనే భావన కలిగే వరకు నమాజ్ నెమ్మదిగా చెయ్యాలి.

**నమాజ్ ఐదవ స్థాయి:-** నమాజ్‌లో మానవుడు పూర్తిగా మునిగిపోయి, ఈ క్రింది రెండింటిలో ఏదో ఒక స్థాయిని పొందే వరకూ సముద్రంలో దూకేవారు ఏ విధంగానైతే దూకుతారో, నమాజ్‌లోనూ అధేవిధంగా దూకాలి. ఒకటి అతడు అల్లాహ్ తఅలాను చూస్తున్నాను అనే స్థాయి, లేదా రెండోది అతన్ని అల్లాహ్ తఅలా చూస్తున్నాడు అనే విశ్వాసంతో అతడు నమాజ్ చేస్తుండాలి. ఈ పరిస్థితికి ఉదాహరణ ఏమిటంటే.........అంధ పిల్లవాడు వాని తల్లి ఒడిలో కూర్చున్నట్లు. అతని తల్లి ఒడిలో కూర్చున్నప్పుడు చూపు ఉండి, తన అమ్మను చూస్తున్న కొడుక్కు కూడా ధైర్యంగా ఉంటుంది. అలాగే తల్లి ఒడిలో కూర్చున్న చూపులేని కొడుక్కు కూడా తన తల్లి తనను చూస్తున్నదన్న విశ్వాసంతో ధైర్యంగా ఉంటుంది. వానికి చూపు లేక తన తల్లిని చూడలేకయినా, వాని మనస్సు సంతృప్తితో ప్రశాంతంగా ఉంటుంది.ఎందు కంటే వాని తల్లి, వాన్ని చూస్తుందన్న నమ్మకం వానికి ఉంటుంది. హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ఇలా సెలవిచ్చారు; ‘‘నమాజ్ చేస్తున్న వ్యక్తి (ఈ రెండింటిలో) ఏదో ఒక స్థాయిని ఖచ్చితంగా పొంది ఉండాలి. (ఒకటి) అతడు అల్లాహ్ తఅలాను చూస్తున్నాడు అనే స్థాయి, లేదా (రెండోది) అతన్ని అల్లాహ్ తఅలా చూస్తున్నాడు’’ అనే విశ్వాసంతోనైనా వాని హృదయం తొనికిసలాడు తుండాలి. ఇది విశ్వాస ఐదవ స్థాయి, ఈ స్థాయిలో భక్తుని విధులన్నీ నెరవేరుతున్నప్పటికీ, అతడు ఏ ఉన్నత శిఖరానికైతే చేరుకోవాలో దాని వరకు చేరుకోలేడు.

**విశ్వాస ఆరవ స్థాయి:-** అదేమిటంటే!...నఫీల్లు చదువాలి. ఇలా నఫీల్లు చదివేవాడు అల్లాహ్ తఅలా సన్నిధిలో ‘‘నేను ఫర్జ్‌లను (విధులను) పూర్తి చేశాను కానీ, వీటితోనే నాకు సంతృప్తి కల్గలేదని, ఈ ఫర్జ్(విధులను)ల సమయాల్లోనే కాకుండా ఇతర సమయాల్లోనూ నేను, నీ సన్నిధిలో హజరు కాదల్చుకున్నాను’’అని వ్యక్తం చేస్తాడు. ఏ విధంగానైతే ప్రజలు ఎవరైన ఉన్నతాధికారిని కలువడానికి వెళ్తే, వారికి కేటాయించిన సమయం పూర్తైనప్పుడూ, మరో రెండు నిమాషాలు ఇమ్మని అడుగుతారు. వారు ఆ రెండు నిమాషాలతో చాలా ఆనందాన్ని పొందుతారు......అధేవిధంగా ఒక విశ్వాసి ఫర్జుల (విధుల)ను పూర్తి చేసిన తర్వాత నఫీల్లు స్థాపిస్తే అతడు అల్లాహ్ తలాతో ఇక ‘‘నేను స్వయంగా కూడా కొద్దిగా ఎక్కువ సేపు నీ సన్నిధిలో హజరు కాదల్చుకున్నాను’’ అంటున్నట్లే.

**విశ్వాస ఏడవ స్థాయి:-** మానవుడు కేవలం ఐదువేళల నమాజులు, నఫీల్లు చెయ్యడమేగాక రాత్రి వేళ తహజ్జుద్ నమాజ్ చెయ్యాలి. ఈ ఏడు స్థాయిలతోనే నమాజ్ పరిపూర్ణమవుతుంది. హదీసుల్లో;- ‘‘అల్లాహ్ తఆలా రాత్రి వేళ సింహాసనం నుండి దిగి, ఆయన ఫరిష్తాలు (దైవధూతలు); ‘‘ఓ దైవదాసులారా! అల్లాహ్ మిమ్మల్నీ కలుసుకోవడానికి వచ్చాడు, మేల్కోండి! ఆయన్ను దర్శించుకోండి.’’ అని పిలుస్తారని, ఈ స్థాయిల్లో ఉన్నవారి గురించే చెప్పబడింది.

కావున ఈ ఏడు స్థాయిలను పూర్తి చెయ్యడం ప్రతి అహ్మదీ కర్తవ్యము. ఎందుకంటే మన జమాతు ఒక అవతారపురుషుని జమాతు కాబట్టి, క్రమం తప్పకుండా, సమయానికి మరియు సామూహికంగా, పూర్తి ఏకాగ్రతతో నమాజులు చెయ్యడం మనలోని ప్రతి ఒక్కరి కర్తవ్యం. అంతేకాదు, పర్జ్ నమాజులేగాక నఫీల్ నమాజులు చెయ్యడం, వాటిలో

(ఖుత్బాత్ తాహిర్, ఖుత్బా జుమఅ, 19-నవంబరు-1982)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz